12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 13 సంచిక : 53 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 27 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :53 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 27 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ‘అర్ణబ్’ తుపానుపై వదంతులు నమ్మొద్దు..
### అప్రమత్తతో గండం నుంచి బయటపడదాం



- బంగాళాఖాతంలో ‘అర్ణబ్’ తుపాను
- అతి తీవ్ర తుపానుగా మారనున్న వైనం
- అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం
- ఏపీ, దక్షిణ ఒడిశా తీరాలకు రెడ్ అలర్ట్ జారీ
- గంటకు 140 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ప్రమాదం
- రైతులు, మత్స్యకారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచన
- అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలన్న మంత్రి అచ్చెన్నాయుడు

పెన్ పవర్ డెస్క్:బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం నేడు తుపానుగా మారింది. ఈ తుపానుకు ‘అర్ణబ్’ అని నామకరణం చేశారు.

- మిగతా 2లో




- అర్ణబ్ తుపాను ముప్పు నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశం
- బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక
- గంటకు 140 కిలోమీటర్ల వేగంతో గాలులు, ఏపీ తీరానికి రెడ్ అలర్ట్ జారీ
- తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్లకు సూచన

బంగాళాఖాతంలో ఏర్పడిన ‘అర్ణబ్’ తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశారు. తుపాను కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.

- మిగతా 2లో

## నేడు, రేపు సొంత నియోజకవర్గంలో
# జగన్ పర్యటన

- జగన్ రెండు రోజుల పులివెందుల పర్యటన
- నేడు ఉదయం పులివెందులకు చేరుకోనున్న మాజీ సీఎం
- భాకరాపురం క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటు
- రాత్రికి అక్కడే బస చేసి, బుధవారం తిరిగి తాడేపల్లికి పయనం



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ నెల 27, 28 తేదీల్లో (మంగళ, బుధవారాల్లో) ఆయన పర్యటన ఖరారైంది. ఈ సందర్భంగా నేడు ,రేపు ఆయన స్థానిక ప్రజలకు

- మిగతా 2లో

## దక్షిణ కోస్తా పరిధిలో పలు రైళ్లు రద్దు



పెన్ పవర్ డెస్క్: అర్నబ్ తుపాను నేపథ్యంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. జోన్ పరిధిలో పలు రైళ్లను రద్దు చేశారు. రేపు, ఎల్లుండి రెండు

- మిగతా 2లో

## ఎన్టీఆర్ దూరదృష్టి ప్రశంసనీయం
### ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



- విజయవాడలో ఎన్టీఆర్ వర్సిటీ 40వ వార్షికోత్సవం
- ముఖ్య అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్
- విద్యా, వైద్య రంగాలకు ఎన్టీఆర్ సేవలను కొనియాడిన ఉపరాష్ట్రపతి

పెన్ పవర్ డెస్క్:భవిష్యత్తులో డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నోబెల్ బహుమతి గ్రహీతలు రావాలని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆశాభావం వ్యక్తం చేశారు. వర్సిటీ 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని

- మిగతా 2లో

### ఇలాగైతే ప్రజల మద్దతు పొందలేరు..
## ఆ పార్టీ దుకాణం సర్దేసుకోవడం మంచిది



- స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసీపీ అల్లర్లకు పాల్పడుతోందన్న మంత్రి అనగాని
- పుంగనూరు, తిరుపతి సహా పలుచోట్ల దాడులే ఇందుకు నిదర్శనమని వెల్లడి
- ప్రజలు చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమానికి మద్దతిస్తున్నారని స్పష్టీకరణ
- 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ తీరు మారలేదని విమర్శ

- మిగతా 2లో




- సొంత ప్రభుత్వంపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అసంతృప్తి
- పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్
- 30 వేల మందితో దీక్షకు సిద్ధమని ప్రకటన
- మంత్రుల నియోజకవర్గాలకే బిల్లులా? అంటూ ప్రశ్న
- సాగునీటి కోసం పార్టీలకు అతీతంగా పోరాటం చేస్తామని వెల్లడి

- మిగతా 2లో



# హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్ర..
### కాంగ్రెస్ ర్యాలీకి మరుసటి రోజే బీజేపీ కౌంటర్!

- నవంబర్ 2న హైదరాబాద్‌లో బీజేపీ పాదయాత్ర
- అమిత్ షా పాల్గొంటారని రామచందర్‌రావు ప్రకటన
- నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ ‘ఓట్ చోరీ’ ర్యాలీ
- ఎస్ఐఆర్‌పై బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం
- ఓటర్ల పేర్ల తొలగింపుపై రేవంత్‌రెడ్డికి బీజేపీ నేత సవాల్

పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో ఓట్ల తొలగింపు అంశంపై బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ పోరు మరింత వేడెక్కుతోంది. నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించనున్న ‘ఓట్ చోరీ’ వ్యతిరేక ర్యాలీకి మరుసటి రోజే హైదరాబాద్‌లో బీజేపీ పాదయాత్ర చేపట్టనుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నవంబర్ 2న ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ‘లోక్‌తంత్ర బచావో – అరాజకతా హటావో’ (ప్రజాస్వామ్యాన్ని కాపాడండి – అరాచకాన్ని అడ్డుకోండి) నినాదంతో ఈ యాత్ర

- మిగతా 2లో

### ఏకపక్ష నిర్ణయాలేమి లేవు..
## డెసిషన్స్ అన్నీ ముగ్గురు తీసుకున్నవే




పెన్ పవర్ డెస్క్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలను భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఖండించింది. సర్‌కు సంబంధించి జారీ చేసిన మూడు ఉత్తర్వులను ముగ్గురు సభ్యుల ఎన్నికల సంఘం ఏకగ్రీవంగా తీసుకుందని సుప్రీంకోర్టులో

- మిగతా 2లో

## మోదీతో ఆ మాట చెప్పండి..
### 30 సెకన్లలో నిరసనలు ఆగిపోతాయి



పెన్ పవర్ డెస్క్:‘ఓటు చోరీ’కి వ్యతిరేకంగా దిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబరు 1న ‘ఇండియా’ కూటమి ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసనను వాయిదా వేయాలని స్థానిక వ్యాపార వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. దీపావళి పండగ నేపథ్యంలో తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేస్తూ ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి లేఖ రాశాయి. ఈ వ్యవహారంపై ఆయన ‘ఎక్స్’ వేదికగా స్పందించారు.“దిల్లీలోని ప్రతి వ్యాపారి

- మిగతా 2లో



## తిరుపతిలో డీజీపీ, ఐజీల జాతీయ సదస్సు..
# హాజరుకానున్న మోదీ, అమిత్ షా

- డిసెంబర్ 4 నుంచి 6 వరకు తిరుపతిలో డీజీపీ, ఐజీల సదస్సు
- హాజరుకానున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- తిరుపతి ఐసర్‌లో జరగనున్న జాతీయ స్థాయి సమావేశం
- ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష
- పొరపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

- మిగతా 2లో




## డ్రగ్స్ మాఫియాపై కేంద్రం సర్జికల్ స్ట్రైక్..

డ్రగ్స్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ ట్రైడెంట్'లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఈశాన్య రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించారు. మణిపూర్, అసోం, మిజోరం రాష్ట్రాల్లోని 38 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు చేపట్టి 18 మంది అనుమానిత స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ చర్యల్లో భాగంగా సుమారు రూ.100 కోట్ల హవాలా లావాదేవీలకు సంబంధించిన వివరాలను గుర్తించడంతో పాటు 1,424 బ్యాంకు ఖాతాలను సీజ్ చేసినట్లు వెల్లడైంది. భారత్–మయన్మార్–బంగ్లాదేశ్ సరిహద్దుల మీదుగా సాగుతున్నట్లు భావిస్తున్న అంతర్జాతీయ డ్రగ్స్ అక్రమ రవాణా నెట్‌వర్క్‌పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈశాన్య రాష్ట్రాల్లోని సున్నితమైన ప్రాంతాల్లో సమన్వయంతో తనిఖీలు, దాడులు నిర్వహించారు. మాదకద్రవ్యాల సరఫరా మార్గాలను గుర్తించడం, వాటి వెనుక ఉన్న వ్యక్తులను పట్టుకోవడం, అక్రమ లావాదేవీలను వెలికితీయడం ఈ ఆపరేషన్ ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. ఈ దాడుల్లో 18 మంది అనుమానితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కీలక ఆధారాలను అధికారులు సేకరించినట్లు సమాచారం. సీజ్ చేసిన బ్యాంకు ఖాతాల ద్వారా డ్రగ్స్ వ్యాపారానికి సంబంధించిన ఆర్థిక మూలాలను గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. డ్రగ్స్ అక్రమ రవాణా వెనుక భారీ స్థాయిలో ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. సుమారు రూ.100 కోట్ల విలువైన హవాలా లావాదేవీలకు సంబంధించిన వివరాలు వెలుగులోకి రావడం ఈ కేసులో కీలకంగా మారింది. దీంతో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న 1,424 బ్యాంకు ఖాతాలను అధికారులు సీజ్ చేసినట్లు వెల్లడైంది. ఈ లావాదేవీల వెనుక ఎవరున్నారు? డ్రగ్స్ విక్రయాల ద్వారా వచ్చిన డబ్బును ఏయే మార్గాల్లో తరలించారు? ఈ నెట్‌వర్క్‌కు ఇతర ప్రాంతాల్లోనూ సంబంధాలున్నాయా? అనే అంశాలపై దర్యాప్తు కొనసాగనుంది. ఆర్థిక లావాదేవీలను విశ్లేషించడం ద్వారా ఈ అక్రమ వ్యాపారానికి సంబంధించిన మరిన్ని వివరాలు బయటపడే అవకాశం ఉంది. ఈ ఆపరేషన్‌లో 500 డిటొనేటర్లను స్వాధీనం చేసుకున్నట్లు వచ్చిన సమాచారం మరింత ఆందోళన కలిగిస్తోంది. డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో డిటొనేటర్లు బయటపడటంతో వాటి నిల్వ, రవాణా వెనుక ఉన్న ఉద్దేశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే వీటిని ఏ కార్యకలాపాల కోసం వినియోగించాలనుకున్నారు? డ్రగ్స్ నెట్‌వర్క్‌తో వాటికి ఉన్న సంబంధం ఏమిటి? అనే అంశాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది. సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ రవాణాను అడ్డుకోవడంతో పాటు మాదకద్రవ్యాల సరఫరా వ్యవస్థకు ఆర్థికంగా, లాజిస్టిక్స్ పరంగా సహకరిస్తున్న నెట్‌వర్క్‌లను గుర్తించడం భద్రతా సంస్థలకు కీలకంగా మారింది. దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. ముఖ్యంగా అంతర్జాతీయ సరిహద్దుల గుండా జరిగే అక్రమ రవాణా, హవాలా లావాదేవీలు, డ్రగ్స్ పంపిణీ వ్యవస్థలపై నిఘా పెంచుతోంది. 'ఆపరేషన్ ట్రైడెంట్'లో భాగంగా చేపట్టిన దాడులు ఈ ప్రయత్నాల్లో కీలక పరిణామంగా నిలిచాయి. 2029 డిసెంబర్ 31 నాటికి దేశంలో డ్రగ్స్ అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలనే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నట్లు పేర్కొంటున్నారు. అయితే ఈ ఆపరేషన్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనలు, స్వాధీనం చేసుకున్న వస్తువుల పూర్తి వివరాలు, అరెస్టయిన వారి పాత్రపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. డ్రగ్స్ సరఫరా మార్గాలను ధ్వంసం చేయడం, అక్రమంగా సంపాదించిన సొమ్మును గుర్తించడం, అంతర్జాతీయ నెట్‌వర్క్‌లను ఛేదించడం ద్వారా మాదకద్రవ్యాల వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని భద్రతా సంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.

## 'అర్ణబ్' తుపానుపై వదంతులు నమ్మొద్దు..
## అప్రమత్తతో గండం నుంచి బయటపడదాం

- మొదటి పేజి తరువాయి

'అర్ణబ్' తుపాను ఏపీ దిశగా వస్తోందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. ఈ క్రమంలో, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పందించారు. అనవసరమైన వదంతులను నమ్మవద్దని, కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారత వాతావరణ శాఖ (×వీణ), విపత్తు నిర్వహణ శాఖ, జిల్లా యంత్రాంగం ఇచ్చే సూచనలను మాత్రమే పాటించాలని సోమవారం స్పష్టం చేశారు. ఈ విపత్కర సమయంలో ప్రజలందరూ సమన్వయంతో, ముందస్తు అప్రమత్తతతో వ్యవహరించి తుపాను గండం నుంచి సురక్షితంగా బయటపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు మంత్రి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు సూచనలు జారీ చేశారు.

### తీరం దాటేది అప్పుడే.. రెడ్ అలర్ట్ జారీ

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం 'అర్ణబ్' తుపానుగా మారి వేగంగా బలపడుతోందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇది అక్టోబర్ 26, సోమవారం అర్ధరాత్రికి తీవ్ర తుపానుగా, మరుసటి రోజు అక్టోబర్ 27న అతి తీవ్ర తుపానుగా మారనుందని తెలిపారు. అక్టోబర్ 28, బుధవారం ఉదయం బాపట్ల–విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్లు, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 27, 28 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, ఈ కారణంగా ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు మంత్రి వెల్లడించారు.

### ప్రాణరక్షణకే తొలి ప్రాధాన్యం

ఈ విపత్తు సమయంలో ప్రజల ప్రాణరక్షణకే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. తీర, లోతట్టు ప్రాంతాల ప్రజలు తక్షణమే అధికారులు సూచించిన సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని కోరారు. ప్రతి ఒక్కరూ అత్యవసర మందులు, తాగునీరు, ఆహార పొట్లాలు, టార్చ్‌లైట్లు, బ్యాటరీలు, ముఖ్యమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. బలహీనమైన భవనాలు, చెట్లు, విద్యుత్ స్తంభాలు, హోర్డింగులకు దూరంగా ఉండాలని, వర్షాలు, పిడుగుల సమయంలో బయటకు రావద్దని హెచ్చరించారు. మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని, ఇప్పటికే వెళ్లినవారు వెంటనే తీరానికి చేరుకోవాలని ఆదేశించారు.

### రైతన్నలకు ప్రత్యేక సూచనలు

రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ వంటి పంటలను వాతావరణం అనుకూలించగానే కోసి, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ధాన్యం రాశులు, ఇతర ఉత్పత్తులను టార్పాలిన్లతో కప్పి భద్రపరచుకోవాలన్నారు. అరటి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు ఊతంగా కర్రలు ఏర్పాటు చేసుకోవాలని, పొలాల్లో నీరు నిలిచిపోకుండా మురుగు కాలువలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, యంత్ర పరికరాలను ఎత్తైన, సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలన్నారు. అయితే, పంటలను కాపాడే ప్రయత్నంలో రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ తమ ప్రాణాలను పణంగా పెట్టవద్దని ఆయన గట్టిగా కోరారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖ అధికారుల సలహాలను పాటిస్తూ ఈ విపత్తును ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్ర..

- మొదటి పేజి తరువాయి

నిర్వహించనున్నట్లు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వెల్లడించారు.
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని రామచందర్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో, దేశంలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ఆరోపణలకు సమాధానంగా ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారన్న ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రామచందర్‌రావు సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లికి తనతో కలిసి రావాలని, అక్కడ ఓటర్ల జాబితా నుంచి ఎన్ని పేర్లు తొలగించారో పరిశీలిద్దామని అన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించినట్లు ఆధారాలున్న కనీసం పది మంది ఓటర్ల వివరాలను చూపించాలని తెలంగాణ కాంగ్రెస్ మంత్రులను కోరారు. అర్హులైన ఓటర్లు తమ పేర్లను మళ్లీ చేర్చుకునేందుకు అవకాశం ఉందని చెప్పారు. ఎస్ఐఆర్‌లో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తొలగించారన్న ప్రతిపక్ష వాదనలో వాస్తవాలను పరిశీలించాలని రామచందర్‌రావు అన్నారు. ఆ సంఖ్యలో మరణించినవారు, చిరునామా మారినవారు, అందుబాటులో లేనివారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటు నమోదు చేసుకున్నవారు ఉన్నారని పేర్కొన్నారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ 'ఓట్ చోరీ' ఆరోపణలపై భారీ ర్యాలీ నిర్వహించనుంది. ఓటర్ల జాబితాల సవరణపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, బీజేపీ ఆ ఆరోపణలను ఖండిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు పార్టీల కార్యక్రమాలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రామచందర్‌రావు తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు, నీటి కొరతను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేతలు ఢిల్లీ ర్యాలీకి వెళ్లడంపై కూడా విమర్శలు చేశారు. రాష్ట్రంలోని 600కు పైగా మండలాల్లో 300కుపైగా మండలాలు కరవు పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని, హైదరాబాద్‌లో రోజుకు సుమారు 8,000 వాటర్ ట్యాంకర్లకు బుకింగ్‌లు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## ఎక్కడా కూడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదు.. అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు

తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, దాని తీవ్రతకు అనుగుణంగా ప్రజలను అప్రమత్తం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. "తుపాను ప్రభావంతో కురిసే వర్షాలు, వీచే గాలులు, సంభవించే వరద ప్రవాహాల తీవ్రతను ముందుగానే అంచనా వేయాలి. గతంలో వచ్చిన తుపానుల సమాచారాన్ని విశ్లేషించి రైతులకు, ప్రజలకు నిరంతరం హెచ్చరికలు జారీ చేయాలి. ఎలాంటి నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది" అని చంద్రబాబు అన్నారు. తీరప్రాంతాల్లోని ప్రజలను వెంటనే గుర్తించి, సమీపంలోని తుపాను షెల్టర్లకు తరలించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఆర్టీజీఎస్, విపత్తు నిర్వహణ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు వర్చువల్ విధానంలో హాజరై తమ జిల్లాల్లోని పరిస్థితులను, తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రికి వివరించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, 'అర్ణబ్' తుపాను అక్టోబర్ 26 అర్ధరాత్రికి తీవ్ర తుపానుగా, 27న అతి తీవ్ర తుపానుగా బలపడనుంది. అక్టోబర్ 28వ తేదీ ఉదయం బాపట్ల--విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్లు, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 27, 28 తేదీల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని, అందువల్ల ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ ప్రకటించింది.

## 'నేను చస్తేనే బిల్లులు ఇస్తారా?'..

తెలంగాణలో సొంత ప్రభుత్వంపైనే కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో పూర్తయిన అభివృద్ధి పనులకు బిల్లులు విడుదల చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను చస్తే గానీ బిల్లులు చెల్లించరా? అంటూ ప్రశ్నించారు. అవసరమైతే 30 వేల మందితో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన అనిరుధ్‌రెడ్డి సోమవారం రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడ, గుండ్లపొట్లపల్లి సహా పలు గ్రామాల్లో పర్యటించారు. స్థానికుల సమస్యలను తెలుసుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. తన నియోజకవర్గంలో పూర్తయిన పనులతో పాటు ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

### మంత్రుల నియోజకవర్గాలకే బిల్లులు చెల్లిస్తారా?

ప్రభుత్వం, సచివాలయం తీరుపై అనిరుధ్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మంత్రుల నియోజకవర్గాల్లోనే బిల్లులు చెల్లిస్తారా?

మిగతా ఎమ్మెల్యేల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇటీవల ఓ కాంట్రాక్టర్ చనిపోయిన తర్వాత ఆయనకు రూ.5 కోట్ల బిల్లు మంజూరు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. తన నియోజకవర్గ పనుల బిల్లుల కోసం తాను చనిపోతేనే నిధులు విడుదల చేస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### నీళ్ల కోసం పార్టీలకు అతీతంగా పోరాటం

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు సమానంగా అభివృద్ధి చెందితేనే ప్రభుత్వం నిలబడుతుందని అనిరుధ్‌రెడ్డి అన్నారు. జడ్చర్ల నియోజకవర్గానికి సాగునీరు అందించేందుకు పార్టీలకు అతీతంగా పోరాడతామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం ఎంతదూరమైనా వెళతానని చెప్పారు.
తన నియోజకవర్గానికి రావాల్సిన నిధులు, పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

### ఇలాగైతే ప్రజల మద్దతు పొందలేరు..
## ఆ పార్టీ దుకాణం సర్దేసుకోవడం మంచిది

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా అల్లర్లు, విధ్వంసాలకు పాల్పడుతోందని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల మద్దతు పొందలేకే జగన్ హింసా రాజకీయాలను ఎంచుకున్నారని ఆయన విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పుంగనూరు, తిరుపతి, రాయచోటి, పులివెందుల, కడప, దర్శి, కనిగిరి వంటి ప్రాంతాల్లో వైసీపీ శ్రేణులు చేసిన దాడులే ఇందుకు నిదర్శనమని అనగాని పేర్కొన్నారు. ఎన్నికలు ఏవైనా హింసను ప్రోత్సహించడమే జగన్ నైజమని, గత ఐదేళ్ల పాలనను చూసి ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా ఆయన తీరులో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. కుట్రలు, దాడులు, విధ్వంసాలతో ప్రజల ఓట్లు సాధించలేరనే వాస్తవాన్ని జగన్ గుర్తించాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తోందని మంత్రి తెలిపారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఛాంపియన్ కూటమి విజయ దుందుభి మోగిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. "స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు చూసైనా గొడ్డలి పార్టీ నాయకులకు, జగన్ రెడ్డికి బుద్ధి రావాలి. ఇక ఆ పార్టీ దుకాణం సర్దేసుకోవడం మంచిది" అని అనగాని సత్యప్రసాద్ తన ప్రకటనలో వ్యాఖ్యానించారు.

## తిరుపతిలో డీజీపీ, ఐజీల జాతీయ సదస్సు..
## హాజరుకానున్న మోదీ, అమిత్ షా

దేశ అంతర్గత భద్రత, శాంతిభద్రతలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించే వార్షిక సదస్సు ఈసారి తిరుపతిలో జరగనుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల డీజీపీలు, ఐజీలతో పాటు కేంద్ర పోలీస్ సంస్థల అధిపతులు పాల్గొనే ఈ జాతీయ స్థాయి సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. డిసెంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ప్రాంగణంలో ఈ సదస్సు జరగనుంది. ఈ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సోమవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి. సాయిప్రసాద్ సంబంధిత శాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాని, కేంద్ర హోంమంత్రి సహా దేశంలోని పోలీసు ఉన్నతాధికారులందరూ హాజరవుతున్నందున, భద్రత, వసతి, రవాణా తదితర అంశాల్లో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన బాధ్యతలను సమన్వయంతో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, అదనపు డీజీపీ మధుసూదన్ రెడ్డి, జీఏడీ ముఖ్య కార్యదర్శి జె. శ్యామల రావు, ఐపీఎస్ అధికారి కాంతి రాణా టాటా, ఎస్ఐబీ డిప్యూటీ డైరెక్టర్ అంబిక తదితరులు పాల్గొన్నారు. అలాగే, తిరుపతి కలెక్టర్ డా. వెంకటేశ్వర్, ఎస్పీతో పాటు ఇతర అధికారులు వర్చువల్ విధానంలో పాలుపంచుకున్నారు.

## నేడు, రేపు సొంత నియోజకవర్గంలో జగన్ పర్యటన

- మొదటి పేజి తరువాయి

అందుబాటులో ఉండనున్నారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం, జగన్ మంగళవారం (27వ తేదీ) ఉదయం 10:30 గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి పులివెందులకు చేరుకుంటారు. అనంతరం భాకరాపురంలోని తన క్యాంపు కార్యాలయానికి వెళ్లి, అక్కడ ప్రజలను కలుసుకుంటారు. వారి సమస్యలు, వినతులను స్వీకరించేందుకు అందుబాటులో ఉంటారు. ఆ రోజు రాత్రికి పులివెందులలోని తన నివాసంలోనే బస చేస్తారు. రెండు రోజుల పర్యటన ముగించుకుని బుధవారం (28వ తేదీ) ఉదయం ఆయన పులివెందుల నుంచి తిరిగి తాడేపల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళ్లనున్నారు.

## దక్షిణ కోస్తా పరిధిలో పలు రైళ్లు రద్దు

- మొదటి పేజి తరువాయి

రోజులపాటు రాజమహేంద్రవరం- విజయవాడ (67261), విజయవాడ- మచిలీపట్నం (67263/67265), మచిలీపట్నం- విజయవాడ (67264/67256), మచిలీపట్నం- గుడివాడ (67271/67252/67254), గుడివాడ-మచిలీపట్నం (67272/67253/67255), కాకినాడ పోర్ట్ -విశాఖ (17267/17268), పార్వతీపురం -విశాఖ (07267/07268) రైళ్లను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు మంగళవారం ఒక్కరోజు విజయవాడ-నరసాపురం (67258), నరసాపురం- విజయవాడ (67276), నరసాపురం- రాజమండ్రి (67246), విజయవాడ- నరసాపురం (17269), నరసాపురం- భీమవరం (17264), విజయవాడ-కాకినాడ పోర్ట్ (17257), విజయవాడ - రాజమండ్రి (67202), విజయవాడ-నరసాపురం (67257), విజయవాడ- మచిలీపట్నం (67267), నరసాపురం- గుంటూరు (67247), రాజమండ్రి- కాకినాడ పోర్ట్ (67301), రాజమండ్రి- విశాఖ (67285/67286) రైళ్లను రద్దు చేశారు.
బుధవారం రద్దు చేసిన రైళ్లలో విజయవాడ-మచిలీపట్నం (67266/67268/67269/67270), విజయవాడ - భీమవరం (67275/67281), భీమవరం- నిడదవోలు (67277/67283), నిడదవోలు -భీమవరం (67278/67284), భీమవరం- విజయవాడ(67282), కాకినాడ పోర్ట్- రాజమండ్రి (67302), కాకినాడ- విజయవాడ (17258), నరసాపురం- నిడదవోలు (67244/67245), నరసాపురం - విజయవాడ (17270), గుంటూరు- రేపల్లె (67249/67223), రేపల్లె - గుంటూరు/తెనాలి (67250/67224), విజయవాడ - రాజమండ్రి (67262), గుంటూరు/తెనాలి -విజయవాడ (67248/67222), విజయవాడ- గుంటూరు (67229), భీమవరం- మచిలీపట్నం (67251) ఉన్నాయి. అంతకుముందు విపత్తు నిర్వహణ సన్నద్ధతపై దక్షిణ కోస్తా రైల్వే జీఎం సందీప్ మాథుర్ సమీక్ష నిర్వహించారు. తుపాను దృష్ట్యా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 4 డివిజన్ల డీఆర్ఎంలు, అధికారులతో చర్చించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక వార్‌రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇది 24 గంటలూ పని చేస్తుందన్నారు. తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు దక్షిణ కోస్తా రైల్వే సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

## మోదీతో ఆ మాట చెప్పండి..
### 30 సెకన్లలో నిరసనలు ఆగిపోతాయి

- మొదటి పేజి తరువాయి

మాటను వింటున్నాం. వారి సమస్యలను అర్థం చేసుకుంటున్నాం. అయితే.. మెట్రోలను ప్రభుత్వమే నిలిపివేసింది. రోడ్లనూ మూసివేసింది. దేశ రాజధానిని లాక్‌డౌన్‌లో ఉంచింది. ఓట్లనే చోరీ చేస్తే.. ఇక మీ దుకాణాలు, సేవింగ్స్, పిల్లల భవిష్యత్తు.. ఏదీ సురక్షితం కాదు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలని ప్రధాని నరేంద్ర మోదీతో చెప్పండి. అప్పుడు 30 సెకన్లలోనే ఈ నిరసనలన్నీ ఆగిపోతాయి" అని వ్యాపారులను ఉద్దేశించి రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీపావళి పండగ సీజన్‌లో ఢిల్లీలో పెద్దఎత్తున వ్యాపార కార్యకలాపాలు జరుగుతాయని 'ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' (జు×) పేర్కొంది. అయితే, నవంబరు 1న చేపట్టే నిరసన కారణంగా రామ్‌లీలా మైదానం పరిసరాల్లో దాదాపు రూ.10 వేల కోట్ల వ్యాపారంపై ప్రభావం పడొచ్చని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో నవంబరు 10 తర్వాత నిరసనను నిర్వహించాలని కోరుతూ రాహుల్ గాంధీకి లేఖ రాసింది.

## ఎన్టీఆర్ దూరదృష్టి ప్రశంసనీయం

- మొదటి పేజి తరువాయి

విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యా, వైద్య, సంక్షేమ, సాంస్కృతిక రంగాలతో పాటు తెలుగు భాషాభివృద్ధికి దివంగత ఎన్టీ రామారావు అందించిన సేవలను ఆయన కొనియాడారు. దేశంలోనే తొలి హెల్త్ యూనివర్సిటీని స్థాపించడంలో ఎన్టీఆర్ చూపిన దూరదృష్టి ప్రశంసనీయమని అన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా చెన్నైకి తాగునీరు అందించిన ఆయన మానవతా దృక్పథాన్ని గుర్తుచేశారు.

ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో వికసిత భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు, సీట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని రాధాకృష్ణన్ తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు కొత్త పరిష్కారాలు కనుగొనేందుకు వర్సిటీ విద్యార్థులు అంతర్జాతీయ పరిశోధనల్లో రాణించాలని సూచించారు.

వైద్య రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీల ప్రాధాన్యం పెరుగుతున్నప్పటికీ, వైద్యులు మానవత్వాన్ని ఎన్నడూ మరువరాదని ఆయన హితవు పలికారు. రోగుల పట్ల కరుణ, మానవత్వం, ఆత్మీయత చూపడమే వైద్య వృత్తిలో అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. సమాజంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు, దాని దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన కల్పించేందుకు వైద్యులు, యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఏకపక్ష నిర్ణయాలేమి లేవు.. డెసిషన్స్ అన్నీ ముగ్గురు తీసుకున్నవే

- మొదటి పేజి తరువాయి

దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఈసీ పేర్కొంది. సీఈసీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు కేవలం ఒకే ఒక్క మీడియా నివేదిక ఆధారంగా వచ్చాయని.. ఇందులో ఎలాంటి నిజం లేదని ఈసీ స్పష్టం చేసింది. ఇక, ఓటరు నమోదుకు ఉద్దేశించిన ఫామ్ 6లోనూ ఎలాంటి మార్పులు చేయలేదని తెలిపింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని.. ఎన్నికల సంఘంలోని మరో ఇద్దరు కమిషనర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష పార్టీలు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తాజాగా ఈసీ అఫిడవిట్ దాఖలు చేసింది. ఇందులో ఈసీ కీలక విషయాలు పేర్కొంది. సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారనే ఆరోపణలను ఈసీ పూర్తిగా ఖండించింది. సర్ ప్రక్రియకు సంబంధించి జూన్ 2025, అక్టోబర్ 2025, మే 2026లలో జారీ చేసిన మూడు ఉత్తర్వులు కమిషన్ ఏకగ్రీవంగా తీసుకున్నవేనని ఈసీ అఫిడవిట్?లో పేర్కొంది. ఎస్ఐఆర్ నిర్ణయాలన్నీ ముగ్గురి సమ్మతితోనే జరిగాయని స్పష్టం చేసింది. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌తో పాటు ఇతర ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషిలు ముగ్గురూ కలిసి ఉమ్మడిగా ఈ అఫిడవిట్‌ను ఆమోదించారని ఈసీ న్యాయస్థానానికి తెలిపింది.
ఫైళ్ల ప్రాసెసింగ్ సమయంలో కమిషనర్ల వ్యక్తిగత సూచనలు, ప్రశ్నలు లేదా భిన్నాభిప్రాయాలు అంతర్గత సూచనల కిందకే వస్తాయని.. అంతిమంగా తీసుకునే నిర్ణయాలు ఎల్లప్పుడూ సమష్టిగానే ఉంటాయని వివరించింది. సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని.. కేవలం ఒకే ఒక్క వార్త పత్రిక కథనం ఆధారంగా ఈ ఆరోపణలు వచ్చాయని తెలిపింది.

### ఫామ్ 6లో ఎలాంటి మార్పులు చేయలే: ఈసీ

ఓటరు నమోదు కోసం ఉద్దేశించిన ఫారం 6లో మార్పులకు సంబంధించిన వివాదంపైన ఎన్నికల సంఘం వివరణ ఇచ్చింది. ఫామ్-6 లో ఎలాంటి మార్పులు చేయలేదని అఫిడవిట్?లో పేర్కొంది. ఫామ్ 6 ఫారాన్ని సవరించే అధికారం కేవలం కేంద్రానికి మాత్రమే ఉందని తెలిపింది. అయితే, ఎస్ఐఆర్ ప్రక్రియకు అవసరమైన డిక్లరేషన్ ఒక ప్రత్యేక పత్రమని స్పష్టం చేసింది. ఈసీఐ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫామ్ 6 ప్రదర్శన గందరగోళానికి దారితీసి ఉండవచ్చని కమిషన్ అంగీకరించింది. అక్టోబర్ 21 నుంచి భౌతిక ఫారాల మాదిరిగానే ఆన్‌లైన్‌లోనూ ఫామ్-6, ఎస్ఐఆర్ డిక్లరేషన్‌ను విడివిడిగా చూపిస్తున్నట్లు స్పష్టం చేసింది

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

# రొంపిచెర్ల వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ అభ్యర్థిగా కోటా సుష్మా

**పెన్ పవర్ రొంపిచర్ల మండలం అక్టోబర్ 26**

రొంపిచర్ల మండల వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ అభ్యర్థిగా కోటా సుష్మాను మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ఎంపిక చేసి సోమవారం బీ-ఫారాం అందజేశారు. జెడ్పీటీసీ పదవి బీసీ మహిళకు రిజర్వేషన్ చేశారు. జెడ్పీటీసీ పదవి కోసం తెలుగుదేశం పార్టీలో 6 మంది, వైఎస్సార్సీపీలో ఇద్దరు నామినేషన్ దాఖలు చేశారు. అయితే వైఎస్సార్సీపీలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి కోటా వెంకటరమణ కుమార్తె సాఫ్ట్ వేర్ ఇంజనీర్ పని చేస్తున్న సుష్మా వైపు అధిష్టానం మొగ్గు చూపి ఎంపిక చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీలో ఊయల రాజేశ్వరి టికెట్ తనకేనని ప్రచారం కూడా మొదలు పెట్టారు. అయితే రాగాల ఆనంద్ గౌడ్ తన భార్యకు ఇవ్వాలని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పురం మల్లయ్య తన కోడలకు ఇవ్వాలని పట్టు పట్టినట్లు తెలిపారు.

అయితే బీ ఫారాం ఎక్కరికి ఇస్తారో తెలియడం లేదు. రొంపిచెర్లలో జెడ్పీటీసీ ఎన్నికలు మాత్రం రసవత్వంగా ఉండే అవకాశాలు ఉన్నాయని



పలువురు బావిస్తున్నారు.

# అవినీతి నిర్మూలనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

**- యువత, విద్యావంతులు కీలక పాత్ర పోషించాలి**
**- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 26**

అవినీతి రహిత సమాజ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అని, సమాజాభివృద్ధికి అడ్డంకిగా ఉన్న అవినీతి నిర్మూలనలో యువత, విద్యావంతులు చురుకైన పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. అవినీతి నిరోధక అవగాహన వారోత్సవాల్లో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అవినీతి నిరోధక 1064 పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల్లో అవినీతి నిరోధక చైతన్యం పెంపొందించి, పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పరిపాలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని




కోరారు. ఈనెల 26 నుంచి 31 వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పోస్టర్ల ప్రదర్శన, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు పోటీలు, విజిలెన్స్ అధికారులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 30న టోల్‌ఫ్రీ నంబర్ 1064పై ఎఫ్ఎం రేడియో ద్వారా ప్రచారం చేపట్టి, అక్టోబర్ 31న మండల కేంద్రాల్లో ప్రజలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో సమన్వయ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీబీ సీఐ రామాంజనేయులు, ఎస్ఐ సుబ్బరాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కొడవలూరులో వైసీపీకి మరో ఎదురుదెబ్బ.. టీడీపీలోకి కీలక వైసీపీ నాయకులు

**- కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ పెమ్మారెడ్డిపాళెం ఎంపీటీసీ అభ్యర్థి వల్లహాపురం నవీన్**
**- మండలం తెలుగు యువత అధ్యక్షుడు సూర్య ఆధ్వర్యంలో 30 మందికిపైగా చేరిక**
**- స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పిలుపు**



**నెల్లూరు అక్టోబర్ 26 పెన్ పవర్ స్టేట్ బ్యూరో**

స్థానిక ఎన్నికల వేళ కొడవలూరు మండలంలో వైఎస్సార్‌సీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది.
పెమ్మారెడ్డిపాళెం ఎంపీటీసీ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న మాజీ సర్పంచ్ శ్రీ వల్లహాపురం నవీన్ తెలుగుదేశం పార్టీలో చేరారు. సోమవారం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో కోవూరు శాసనసభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సమక్షంలో మండలం తెలుగు యువత అధ్యక్షుడు సూర్య ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. నవీన్‌తో పాటు 30 మందికిపైగా తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని, కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు.

# ఆరోగ్య నెల్లూరే లక్ష్యం.. డివిజన్ల వారీగా పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు: ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**-ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్లతో మాటామంతీ**
**-మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్, 45వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి చిత్తులూరి సుందర్రామిరెడ్డితో కలిసి 'చెప్పాం.. చేస్తున్నాం' ప్రచారం**
**-నగరవ్యాప్తంగా పార్కులు, వాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధి**
**-నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో మౌలిక వసతుల కల్పనకు భారీగా నిధులు**
**-ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్న మంత్రి నారాయణ , ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి లి**
**-సైకిల్ గుర్తుపై ఓటేసి రూప్ కుమార్ యాదవ్‌ను మేయర్‌గా గెలిపించాలని ఎంపీ గారి పిలుపు**
**-72 మంది కూటమి కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతివ్వాలని విజ్ఞప్తి**



**నెల్లూరు అక్టోబర్ 26 పెన్ పవర్ స్టేట్ బ్యూరో**

ప్రజలు తమ ఇళ్లకు సమీపంలోనే నడక, వ్యాయామం చేసుకునేలా డివిజన్ల వారీగా పార్కులు, వాకింగ్ ట్రాక్‌లను కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. 'చెప్పాం.. చేస్తున్నాం' కార్యక్రమంలో భాగంగా సోమవారం నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియాన్ని సందర్శించి, వాకర్స్ అసోసియేషన్ల ప్రతినిధులతో సమావేశమయ్యారు.
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి , మేయర్ అభ్యర్థి పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, 45వ డివిజన్ జనసేన కార్పొరేటర్ అభ్యర్థి చిత్తులూరి సుందర్రామిరెడ్డి, ఇతర కూటమి నాయకులు ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ ప్రతినిధుల అభిప్రాయాలను ఎంపీ తెలుసుకున్నారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

**ప్రజల ఆరోగ్యమే లక్ష్యం.. పార్కుల అభివృద్ధికి భారీగా నిధులు**

నెల్లూరు ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతోందని ఎంపీ అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా, ఉత్సాహంగా జీవించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ పొంగూరు నారాయణ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. మంత్రి చొరవతో కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంతో పాటు నగరంలోని పలు పార్కులను అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, నడకకు అనువైన మార్గాలు, వ్యాయామ సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో రహదారులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి కూడా పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తున్నట్లు తెలిపారు.

**ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వం కూటమిది**

ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకుడిగా రూరల్ ఎమ్మెల్యే శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిలిచారని ఎంపీ గారు ప్రశంసించారు. మంత్రి శ్రీ పొంగూరు నారాయణ , ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ప్రజల అవసరాలను గుర్తించి, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా సేవలందిస్తున్నారన్నారు. నగర అభివృద్ధి, మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కూటమి నాయకత్వం పనిచేస్తోందని పేర్కొంటూ, ప్రజల సమస్యలపై నిరంతరం స్పందించే ఈ నాయకత్వాన్ని ఆదరించాలని కోరారు.

**అనుభవజ్ఞుడైన రూప్ కుమార్ యాదవ్‌కు అవకాశం కల్పించండి**

నగరాభివృద్ధిని మరింత వేగవంతం చేయాలంటే ప్రజలకు అందుబాటులో ఉంటూ, పాలనపై అవగాహన ఉన్న నాయకత్వం అవసరమని ఎంపీ అన్నారు. రెండు దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగుతూ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్, ఇన్‌చార్జి మేయర్ వంటి హోదాల్లో పనిచేసిన శ్రీ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్‌కు పరిపాలనా అనుభవం ఉందని, అది నగరాభివృద్ధికి ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కూటమి మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని, 72 మంది కూటమి కార్పొరేటర్ అభ్యర్థులను ఆదరించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# సర్వేపల్లిలో టీడీపీలోకి వెల్లువలా చేరికలు

**నెల్లూరు అక్టోబర్ 26 పెన్ పవర్ స్టేట్ బ్యూరో**

మనుబోలు మండలం జట్లకొండూరు నుంచి మరో 19 కుటుంబాలు టీడీపీలో చేరిక
పోలింగ్ తేదీ నాటికి పలు పంచాయతీల్లో ఖాళీ దిశగా వైసీపీ
కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమానికి జైకొడుతున్న ప్రజానీకం
సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నాయకత్వంలో సర్వేపల్లిలో భారీ విజయాల దిశగా కూటమి పార్టీలు
రోజురోజుకూ పెరుగుతున్న చేరికలతో మరింత బలోపేతమవుతున్న తెలుగుదేశం పార్టీ
జట్లకొండూరులో వైసీపీని వీడి టీడీపీలో చేరిన 19 కుటుంబాల వారికి నెల్లూరు వేదాయపాళెం కార్యాలయంలో ఆత్మీయ ఆహ్వానం పలికిన సర్వేపల్లి శాసనసభ్యుల సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి




అందరూ సమష్టిగా పనిచేసి మనుబోలు జెడ్పీటీసీగా పొట్టేళ్ల ప్రసాద్ తో పాటు కూటమి ఎంపీటీసీ అభ్యర్థులందరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోమిరెడ్డి పిలుపు

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి




**- పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్ జె. వెంకట మురళి**
**- బ్యాలెట్ బాక్సుల పనితీరును తనిఖీ చేసి, ఎన్నికల సామగ్రి భద్రతపై సమీక్ష**

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబరు 26**

మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ జె. వెంకట మురళి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.
సోమవారం నంద్యాల పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేసిన రిసెప్షన్ కౌంటర్, డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌ను జనరల్ అబ్జర్వర్ పరిశీలించారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ చేసే ప్రక్రియ సజావుగా జరిగేలా చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికల సామగ్రి పంపిణీలో స్పష్టమైన విధానాన్ని అనుసరించాలని, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఎన్నికల సామగ్రి భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలిస్తూ, నిర్దేశిత నిబంధనల ప్రకారం భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.
అనంతరం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడి ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియలో వినియోగించే బ్యాలెట్ బాక్సుల పనితీరును పరిశీలించి, వాటి వినియోగానికి సంబంధించి అవసరమైన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో క్రమబద్ధమైన ఏర్పాట్లు, ఎన్నికల సామగ్రి భద్రత, సిబ్బందికి అవసరమైన సదుపాయాలు, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జనరల్ అబ్జర్వర్ సూచించారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న, నోడల్ అధికారి శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సునామీల తరలివచ్చిన జన సందోహం మధ్య హోరెత్తించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం.

**- కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.**

**నెల్లూరు అక్టోబర్ 26 పెన్ పవర్ స్టేట్ బ్యూరో**

నెల్లూరు మైపాడు గేట్ సెంటర్ బంగ్లా తోటలో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మాజీ జెడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ , 13వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి నెలవాయి కామాక్షి , వైసిపి యువ నాయకులు ఆనం కార్తీక్ రెడ్డి తో కలిసి.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించి.. వైసిపి మేయర్ అభ్యర్థిగా ఆనం విజయకుమార్ రెడ్డి ని, 13వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి నెల్వాయి కామాక్షి ని.. మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి గెలిపించాలని.. ప్రజలను కోరారు.

ఈ సందర్భంగా.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తును.. ప్రదర్శిస్తూ.. రోడ్ షో అత్యద్భుతంగా సాగింది.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో.. ప్రజలకు జరిగిన మేలును వివరిస్తూ.. ప్రస్తుత కూటమి పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను..ప్రజలకు వివరించారు.

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ లో.. అడ్డగోలుగా దోచుకుంటూ .. అవినీతి చేస్తున్న.. నాయకులను తరిమి కొట్టాలంటే.. కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు వైఎస్ఆర్



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే.. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కు తిరిగి మంచి రోజులు వస్తాయని తెలిపారు.
మున్సిపల్ కార్పొరేషన్ను మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అందాల్సిన సేవలను సకాలంలో.. అందజేయడంతోపాటు.. నగర అభివృద్ధిలో కొత్త వరవడి సృష్టిస్తామని తెలిపారు.



ప్రస్తుత ప్రభుత్వం ఇంటి పన్నులను .. భారీగా పెంచి ప్రజలపై భారం వేసిందని.. వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇస్తే.. కార్పొరేషన్ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోనీ 35వ డివిజన్, పడారుపల్లిలో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటరెడ్డి గిరిధర్ రెడ్డి.

**నెల్లూరు అక్టోబర్ 26 పెన్ పవర్ స్టేట్ బ్యూరో**

నెల్లూరు నగర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. రాబోయే ఎన్నికల్లో నెల్లూరు నగర మేయర్ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ ని, అలాగే 35వ డివిజన్ కూటమి కార్పొరేటర్ అభ్యర్థి దుద్దుగుంట (ఒరిస్సా) శ్రీనివాసులు రెడ్డి ని, 32వ డివిజన్ కూటమి కార్పొరేటర్ అభ్యర్థి మేకల మధు ని అత్యధిక ఓట్లు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.



పై కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో సెంట్రల్ బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం



**శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 26:**
శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందించడమే లక్ష్యంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన శాఖను సోమవారం ఘనంగా ప్రారంభించారు. శ్రీరామ్ నగర్ కాలనీ మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ శాఖను తిరుపతి రీజినల్ మేనేజర్ జి.వి. రమణరావు, శాఖ మేనేజర్ బి. వెంకట్రాయులు ప్రారంభించారు.

**ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ,** దేశవ్యాప్తంగా సుమారు 5,200 శాఖలతో సేవలందిస్తున్న బ్యాంకు ద్వారా శ్రీకాళహస్తి ప్రజలకు మరిన్ని బ్యాంకింగ్ సేవలు చేరువవుతాయని తెలిపారు. శాఖ మేనేజర్ బి. వెంకట్రాయులు మాట్లాడుతూ, పొదుపు ఖాతాలు, బంగారు రుణాలు, గృహ రుణాలు, విద్యా రుణాలు, వ్యవసాయ రుణాలు, ఫిక్స్డ్ డిపాజిట్లు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు, రైతులు, వ్యాపారులు, పరిసర గ్రామాల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ఖాతాదారులు వేణుగోపాల్, వెంకటముని, భార్గవ్ మూర్తి, ఉమ, కె. కృష్ణకుమార్, పి. జనార్దన్ రావు, ఎ. శైలజ, బి. సదానందం, పార్థు తదితరులు పాల్గొన్నారు

## రామాయణం ధర్మ మార్గాన్ని చూపే మహోన్నత గ్రంథం



శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 26:
ఎస్‌వీఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో సోమవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.బి. వాణిశ్రీ మాట్లాడుతూ, రామాయణం భారతీయుల జీవితాలకు ధర్మమార్గాన్ని చూపించే మహోన్నత గ్రంథమని, దానిని రచించిన వాల్మీకి మహర్షి చిరస్మరణీయుడని పేర్కొన్నారు.రామాయణం ద్వారా సత్యం, ధర్మం, త్యాగం, ప్రేమ, సోదరభావం, క్షమాగుణం వంటి ఉన్నతమైన మానవీయ విలువలను వాల్మీకి మహర్షి ప్రపంచానికి చాటిచెప్పారని తెలిపారు. రామాయణం ఆదికావ్యంగా ప్రసిద్ధి చెందిందని, వాల్మీకి మహర్షి ఆదికవిగా కీర్తి పొందారని వివరించారు.వాల్మీకి రామాయణం భారతీయ సాహిత్యంతో పాటు నాటక, సంగీత, ఇతర కళారంగాలకు స్ఫూర్తిగా నిలిచిందని వక్తలు పేర్కొన్నారు. విద్యార్థులు రామాయణంలోని ఆదర్శాలను తెలుసుకుని, వాటిని తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మన్యం నరసింహులు, డాక్టర్ టి. గంగారాం, డాక్టర్ కట్టా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు వాల్మీకి మహర్షికి ఘనంగా నివాళులర్పించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆత్మకూరు పట్టణంలో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్



**ఆత్మకూరు పెన్ పవర్ అక్టోబర్ 26**
ఆత్మకూరు పట్టణంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీస్ ఆదేశాలమేరకు ఆత్మకూరు డీఎస్పీ రామంజి నాయక్ సూచనలతో ఇన్స్పెక్టర్ శ్రీ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీ నారాయణ రెడ్డి, పోలీసు సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.
ఈ ఫుట్ పెట్రోలింగ్‌లో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని వెంకల్ రెడ్డి నగర్, కప్పలకుంట, ఆసర్ మసీదు, పెద్ద బజార్ తదితర ప్రాంతాల్లో పోలీసులు పర్యటించారు.ఎన్నికల సమయంలో ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం, శాంతిభద్రతలను కాపాడటం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడమే ఫుట్ పెట్రోలింగ్ ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు.
ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనీ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని, శాంతిభద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## కులం పేరుతో కించపరిచేలా మాట్లాడిన గొట్లూరు సుధాకర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి..

– మాల, మాదిగ సామాజిక వర్గాల ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీసింది..
– రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానుయేల్...

**ఆళ్లగడ్డ పెన్ పవర్ అక్టోబర్ 26**
ఆళ్లగడ్డలో దళితులను కులం పేరుతో దూషించిన గొట్లూరు సుధాకర్ రెడ్డిపై ఎస్సీ/ ఎస్టిఅట్రాసిటీ కేసు నమోదు చేయాలని రామోజీ ఇమ్మానియేల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలో జరిగిన సంఘటన గురించి ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన గొట్లూరు సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి నామినేషన్ కేంద్రానికి వెళ్లినప్పుడు, అక్కడ విధుల్లో ఉన్న పోలీసు అధికారుల సమక్షంలోనే ఫోన్ లో మాట్లాడుతూ "అన్న కాపులమా లేక మాల, మాదిగ నాకొడకలమా" అంటూ దళితులను కులం పేరుతో అత్యంత జుగుప్సాకరంగా దూషించారని మండిపడ్డారు. ఈ వీడియో సోషల్ మీడియా (ఫేస్ బుక్) లో అక్టోబర్ 20 వ తేదీ 2026 విస్తృతంగా వైరల్ అయ్యి మాల, మాదిగ సామాజిక వర్గాల ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. కావున దయచేసి సదరు వీడియోను ఆధారంగా తీసుకుని, కులం పేరుతో కించపరిచేలా మాట్లాడిన గొట్లూరు సుధాకర్ రెడ్డి పై ఎస్సీ / ఎస్టి (అట్రాసిటీ నిరోధక) చట్టం కింద కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ చర్యలు తీసుకోని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ విషయంపై ఆళ్లగడ్డ అర్బన్ పోలీస్ కార్యాలయం నందు ఫిర్యాదు చేయడానికి వచ్చి ఉండగా సిఐ లేనిపక్షంలో రిజిస్టర్ పోస్టు ద్వారా సిఐ కి పంపిస్తామని తెలియజేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మరియు జాతీయ ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ సంఘాల పరిరక్షణ సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు, కడప జిల్లా దళిత క్రిస్టియన్ మైనార్టీ నాయకులు ఆకుమల్ల ప్రణయ్ కుమార్, రాయసీమ సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ ఈ . రాజేష్, ఉయ్యాలవాడ మండలంపి . ఓబులేసు, నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎం .ఇమ్మనుయేలు బాబు, కడప జిల్లా యువజన నాయకులు రామోజీ మేరింద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.



## నేటి రాజకీయాల్లో ఓటు హక్కు విలువ ప్రజాస్వామ్యానికి పునాది

## మాల ఐక్య వేదిక అధ్యక్షులు బుట్టి అక్కయ్య ఓటు ప్రజాస్వామ్యన్ని ఎలా ప్రభావితం చేస్తుంది

**పెన్ పవర్,అక్టోబర్ 25:**
ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఓటు హక్కు కేవలం హక్కు మాత్రమే కాదు అది ఒక బాధ్యత, ఆయుధం నేటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఓటు ప్రాధాన్యతను దాని ప్రభావాన్ని సమగ్రంగా విశ్లేషిస్తే.
1. ఓటు హక్కు ప్రాధాన్యత ప్రజాస్వామ్య దిశ నిర్దేశించే ఒక అయూదాం లాంటిదిని అక్కయ్య అన్నారు
రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు ప్రతి పౌరుడికి తన భవిష్యత్తును తానే నిర్ణయించుకునే అవకాశం కల్పిస్తుంది
సమానత్వానికి ప్రతీక: కులం మతం, ధనిక, పేద తేడా లేకుండా ప్రతి ఓటు విలువ ఒక్కటే. జవాబుదారీతనం ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తమ తీర్పు ద్వారా పాలకులను ప్రశ్నిస్తారు. ఓటు వేయకపోతే ప్రశ్నించే నైతిక హక్కును కోల్పోయినట్లే మార్పుకు మూలం: ఒకే ఒక్క ఓటు కూడా ప్రభుత్వాలను మార్చగలదు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో గత ఎన్నికల్లో చూసినట్లుగా, స్వల్ప ఓట్ల తేడాతోనే అభ్యర్థుల భవితవ్యం తారుమారవుతోంది.
రాజకీయ పార్టీలు, కార్యకర్తలు నాయకుల మనోభావాలు
నేటి రాజకీయాల్లో ఓటు చుట్టూనే అన్ని వ్యూహాలు అల్లుకుంటున్నాయి.
పార్టీల దృక్పథం ప్రతి పార్టీ ఓటును తమ సిద్ధాంతానికి అభివృద్ధి నమూనాకు ఆమోదంగా భావిస్తోంది. అందుకే సంక్షేమ పథకాలు, అభివృద్ధి హామీలు, సామాజిక సమీకరణాలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి.
కార్యకర్తల మనోభావం: క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తకు ఓటు అనేది తన



కష్టానికి ఫలితం. తాము ఇంటింటికి తిరిగి ప్రచారం చేసిన విధానం ఓటుగా మారినప్పుడు వారికి ఒక సంతృప్తి, భవిష్యత్తుపై ఆశ కలుగుతుంది. ఓటింగ్ శాతం తక్కువగా ఉంటే కార్యకర్తల్లో నిరాశ కనిపిస్తుంది.
నాయకుల మనోభావం: నాయకులకు ప్రతి ఓటు తమ నాయకత్వంపై ప్రజలు పెట్టిన నమ్మకం. ఓటు శాతం పెరగడం, తమకు అనుకూలంగా రావడం వారికి మరింత బాధ్యతను పెంచుతుంది.
ఓటు వినియోగం నేటి సవాలు
విచారకరమైన విషయం ఏమిటంటే, ఇంకా చాలా మంది ఓటు హక్కును వినియోగించుకోవడం లేదు.
పట్టణ ప్రాంతాల్లో తక్కువ పోలింగ్: చదువుకున్న వర్గం, యువత ఓటు వేయడానికి ముందుకు రాకపోవడం ఆందోళనకరం.
ప్రలోభాల ప్రభావం డబ్బు మద్యం ఇతర ప్రలోభాలకు ఓటును అమ్ముకోవడం వల్ల ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుంది. 500 రూపాయలకు అమ్ముడుపోయే ఓటు 5 ఏళ్ల భవిష్యత్తునుఅమ్ముకున్నట్లేఅనిమేధావులుహెచ్చరిస్తున్నారు.సోషల్ మీడియా ప్రభావం:
నేడు ఓటర్ల అభిప్రాయాన్ని మార్చడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. తప్పుడు వార్తలు కూడా ఓటు నిర్ణయాన్ని ప్రభావితం చేస్తున్నాయి.
4. పార్టీ అభ్యర్థులపై ఓటు హక్కు ప్రభావం ఓటు హక్కు అభ్యర్థి ఎంపిక నుండి గెలుపు వరకు ప్రతి దశలో ప్రభావం చూపుతుంది.
అభ్యర్థి ఎంపికలో: గెలిచే సత్తా ఉన్న, ప్రజల్లో ఆదరణ ఉన్న వ్యక్తికే టికెట్ ఇవ్వాలని పార్టీలు భావిస్తున్నాయి. స్థానికంగా మంచి పేరు, సేవా దృక్పథం ఉన్నవారికే ఇప్పుడు ప్రాధాన్యత పెరుగుతోంది.
గెలుపోటముల్లో ఇప్పుడు ఎన్నికలు వ్యక్తిగత ఇమేజ్ కంటే పార్టీ విధానాలు అభ్యర్థి వ్యక్తిత్వం ప్రభుత్వ వ్యతిరేకత/అనుకూలత అనే మూడింటి కలయికగా మారాయి. ప్రజలు చాలా చైతన్యవంతులయ్యారు. కేవలం హామీలతో కాకుండా, చేసిన పనిని బట్టి ఓటు వేస్తున్నారు.
5. నేటి రాజకీయ పరిస్థితి – ఓటరుదే అంతిమ తీర్పు
నేటి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పరిస్థితి చాలా ఆసక్తికరంగా ఉంది. అన్ని పార్టీలు సంక్షేమం, అభివృద్ధి, రాజధాని, ఉద్యోగాలు అనే అంశాల చుట్టూ తమ వ్యూహాలను రచిస్తున్నాయి.
ఈ తరుణంలో ఓటరు మరింత అప్రమత్తంగా ఉండాలి.
సందేశం
ఓటు వేయడం మన హక్కు కాదు, మన పిల్లల భవిష్యత్తుకు మనం ఇచ్చే భరోసా. ఏ పార్టీ అయినా, ఏ నాయకుడైనా – చివరికి నిర్ణేత ఓటరే.
ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి – మీ భవిష్యత్తును మీరే రాసుకోండి

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ : వేనేపల్లి గణేష్ రావు

**పెన్ పవర్,అక్టోబర్ 25:**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల కేంద్రంలో బండపల్లి రమేష్ (30) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందినట్లు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ వేనేపల్లి గణేష్ రావు మరియు మాజీ సర్పంచ్ అక్కి లావణ్యఎల్లాగౌడ్ గ్రామ ఉప సర్పంచ్ బండపల్లి భాస్కర్ మృత్యుని కుటుంబ సభ్యులను పరామర్శించి అతని ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు. మృతుని కుటుంబ సభ్యులకు 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు బండపల్లి జంగయ్య, వార్డ్ మెంబర్లు సుమన్ అక్కి మురళీ నారమోని జంగయ్య బండపల్లి శివకుమార్ లట్టుపల్లి మురళి సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎల్లికంటి మురళి, అయినాల రమేష్ బాషమోని కృష్ణ దామోదర్ రమేష్, బండపల్లి శ్రీశైలం బుచ్చిరాములు, శ్రీశైలం సి లక్ష్మయ్య,భాషమోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## పశు సంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ ఏవో అధికారిల పై జిల్లాకలెక్టర్ : హేమంత్ కేశవ్ పాటిల్ ఆగ్రహం



**పెన్ పవర్,అక్టోబర్ 25:**
నాగర్ కర్నూల్ జిల్లా మార్చాల గ్రామంలో రైతులకు సబ్సిడీ గడ్డి విత్తనాలపై అవగాహన కల్పించలేదని పశుసంవర్ధక శాఖ అధికారిపై జిల్లా కలెక్టర్
హేమంత్ కేశవ పాటిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చాల గ్రామంలో పర్యటించిన ఆయన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారిపై అసహనం వ్యక్తం చేశారు. రైతులకు 75 శాతం సబ్సిడీతో అందించే గడ్డి విత్తనాల గురించి అధికారుల అవగాహన కల్పించకపోవడంతో రైతులు ప్రైవేట్ గా గడ్డి విత్తనాలను కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ గుర్తించారు. గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రం డైరీ ఫామ్ ను పరిశీలించిన ఆయన వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై ఆయన ఆరా తీశారు. వీధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించారు అన్న కారణంతో మండల పశు సంవర్ధక శాఖ ఏవో, డాక్టర్ నాగరాజును సస్పెండ్ చేయాలని ఆదేశించారు. అలాగే ఏఈఓ సురేష్ కు షోకాస్ నోటీస్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని అర్హులైన ప్రతి రైతుకు వాటి ప్రయోజనం ప్రయోజనాలు అందేలా అధికారులు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ ను కలిసిన కస్రా సర్పంచ్ జాదవ్ రాజు

**పెన్ పవర్,అక్టోబర్ 25:**
కుబీర్ మండలం కస్ర చెయ్ సర్పంచ్ జాదవ్ రాజు ఈరోజు భైంసా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.
ఈ సందర్భంగా తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సమస్యను మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కసర గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అర్హులైన



పేదలకు అన్యాయం జరుగుతోందని, చాలా మంది నిరుపేద కుటుంబాలు ఇండ్లు లేక ఇబ్బంది పడుతున్నారని వివరించారు. ఇప్పటికే మంజూరైన ఇండ్లతో పాటు అర్హులైన వారికి మరొక పది ఇండ్లను అదనంగా శాంక్షన్ చేయించాలని కోరడం జరిగింది.
గ్రామంలో నిజమైన అర్హులను గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని, పేద ప్రజలకు న్యాయం చేయాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. ఇండ్ల సమస్యతో పాటు గ్రామంలోని ఇతర అభివృద్ధి పనుల గురించి కూడా చర్చించారు.

## వేణుగోపాలస్వామి భూములు అన్యాక్రాంతం.

**పెన్ పవర్,అక్టోబర్ 25:**



తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు లో గల వేణుగోపాలస్వామి ఆలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని, సంబంధిత అధికారులు అర్చకులు దేవాలయ భూములను కాపాడాలని కోరుతూగిరిజన సేవాలాల్ సేన తొర్రూర్ మండల ఇంచార్జ్ జాటోత్ సురేష్ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు అందజేశారు. గతంలో ఇట్టి విషయంపై ఎండోమెంట్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదన్నారు. దేవుడు మాన్య భూములపై తొర్రూరు రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి ఆలయ భూములను కాపాడాలని, ఆలయ భూములను కొందరు వ్యక్తులు ప్లాట్లుగా చేసి అమ్ముకుంటున్న ఘటనలు కూడా ఉన్నాయని సంబంధిత రెవిన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. దీనిపై గోశాల కార్యనిర్వాహక అధ్యక్షుడు కర్ర అశోక్ రెడ్డిని వివరణ కోరగా కొందరు వ్యక్తులు గోశాలలో జొరబడి అనధికారికంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని తామే అధ్యక్షులమని ప్రకటించుకోవడం జరిగింది అని, గోశాల పేరుతో భూములు అన్యాకాంతం అయ్యే ప్రమాదం ఉంది, గోశాల పేరుతో విదేశాల నుండి నిధులు కాజేసేందుకు కుట్రలు పన్నుతున్నారని పట్టణ ప్రజలు వాపోతున్నారు దీనిపై ఉన్నతాధికారులు తొర్రూరు పట్టణ ప్రముఖులు వ్యాపారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

## ఊపందుకున్న ఎన్నికల ప్రచారం



**పెన్ పవర్,అక్టోబర్ 25:**

స్థానిక ఎన్నికలకు సంబందించి ఎంపీటీసీ సభ్యుల ప్రచారం ఊపందుకుంది. ఈనెల 21 నుండి 23 వరకూ నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులుతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా ప్రచార పర్వం చేపట్టారు. నేటితో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో తుది వరకూ బరిలో ఉండే అభ్యర్థులు ఎవరో తెలియకపోయినా ఎవరికి వారు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. మండలంలోని 21 ఎంపీటీసీ సభ్యులకు గానూ 111 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం మొగల్తూరు పంచాయతీ పరిధిలో ఐదు ఎంపీటీసీల అభ్యర్థులు ఇంటింట ప్రచారం ముమ్మరం చేశారు.

## దివ్యాంగులకు కోఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలి.



**పెన్ పవర్,అక్టోబర్ 25:**

మొగల్తూరు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకి అనుగుణంగా దివ్యాంగులకు స్థానిక సంస్థల్లో కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలని మధర్ థెరిస్సా దివ్యాంగుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిక్కాల నాగ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఆరు వరాలు ప్రకటించారన్నారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికలు నిర్వహించడం త్వరలో స్థానిక సంస్థలు కొలువు తీరనుండటంతో గ్రామ పంచాయతీ, మున్సిపల్, మండల పరిషత్, జిల్లా పరిషత్లో దివ్యాంగులను కో-ఆప్షన్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించేలా జి.వో జారీ చేసి దివ్యాంగులకు స్థానిక పాలనలో భాగస్వామ్యం కల్పించాలని ఆయన కోరారు.

## 28వ వార్డులో టీడీపీ అభ్యర్థి మాఊరి ఆనంద్ కుమార్ కు మద్దతుగా ఇంటింటా ప్రచారం

**పెన్ పవర్,అక్టోబర్ 25:**



నరసాపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు పట్టణంలోని 28వ వార్డులో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మాఊరి ఆనంద్ కుమార్ గారికి మద్దతుగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ పొత్తూరి రామరాజు గారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వార్డులోని ప్రతి గడపకూ వెళ్లి స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కేంద్రంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గార్ల నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నరసాపురం పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

ప్రజల సంక్షేమం, వార్డు అభివృద్ధి లక్ష్యంగా కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి, మాఊరి ఆనంద్ కుమార్ గారిని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుస్మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు పట్టణంలోని 28వ వార్డులో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మాఊరి ఆనంద్ కుమార్ గారికి మద్దతుగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ పొత్తూరి రామరాజు గారు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వార్డులోని ప్రతి గడపకూ వెళ్లి స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కేంద్రంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గార్ల నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నరసాపురం పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

ప్రజల సంక్షేమం, వార్డు అభివృద్ధి లక్ష్యంగా కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి, మాఊరి ఆనంద్ కుమార్ గారిని గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గోధుమకుంట టీపీఎస్ కాలనీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు

## దాతలుగా కాంగ్రెస్ నాయకులు వంగేటి పర్వతరెడ్డి, కౌకుట్ల జీవన్ రెడ్డి

## కాలనీ అభివృద్ధికి, మహనీయుల స్ఫూర్తి వ్యాప్తికి దాతల ముందడుగు



**పెన్ పవర్,అక్టోబర్ 25:**



గోధుమకుంట: గోధుమకుంట గ్రామంలోని టీపీఎస్ కాలనీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు వంగేటి పర్వతరెడ్డి, కౌకుట్ల జీవన్ రెడ్డి దాతలుగా నిలిచారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలనే స్ఫూర్తితో విగ్రహఏర్పాటుకుసహకరించడంఅభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీఎస్ కాలనీ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కార్తీక్, అసోసియేషన్ నాయకులు, వైస్ ప్రెసిడెంట్తో పాటు పబ్లిసిటీ ప్రెసిడెంట్ సోప్ప వెంకన్న పలువురు పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వీరత్వం, ధైర్యసాహసాలు, దేశభక్తి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

కాలనీలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో దేశభక్తి భావన పెంపొందడంతో పాటు మహనీయుల చరిత్రపై అవగాహన కలుగుతుందని తెలిపారు. విగ్రహ ఏర్పాటుకు దాతలుగా ముందుకు వచ్చిన వంగేటి పర్వతరెడ్డి, కౌకుట్ల జీవన్ రెడ్డిలను కాలనీ నాయకులు, స్థానికులు అభినందించారు.

సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు దాతలు సహకరించడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని పలువురు ఆకాంక్షించారు.

## అయోధ్యలో రాఘవేంద్ర మఠ నిర్మాణానికి భూమి పూజ

### - శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ చేతుల మీదుగా ప్రారంభం

**- రామ జన్మభూమి అయోధ్యలో రాఘవేంద్ర మఠ చరిత్రాత్మక ఘట్టం**

**- అయోధ్య రాముని దర్శించుకున్న సుబుధేంద్ర తీర్థ స్వామీజీ - మఠ నిర్మాణానికి శంకుస్థాపన**

**పెన్ పవర్,అక్టోబర్ 25:**






పవిత్ర క్షేత్రమైన శ్రీ క్షేత్ర అయోధ్యను శ్రీ రాఘవేంద్ర స్వామి మఠ పీఠాధిపతి పరమ పూజ్య శ్రీ శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ సందర్శించారు. అయోధ్యలో శ్రీ మఠ నిర్మాణం కోసం రెండు ప్రదేశాలలో స్వామీజీ భూమి పూజ నిర్వహించారు. అనంతరం అయోధ్య శ్రీ రాముని దర్శించుకుని ప్రజలందరి క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో చి. రాజా అప్రమేయాచార్య, శ్రీ కరణం ప్రకాష్, బెంగళూరుకు చెందిన శ్రీ సుబ్బనరసింహా, అయోధ్య శ్రీ రామ దేవరు ఆలయ ప్రధాన అర్చకులు, శ్రీ మఠ భక్తులు, శిష్యులు పాల్గొన్నారు.

ఇది శ్రీ రాఘవేంద్ర స్వామి మఠ చరిత్రలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుంది. ప్రతిపాదిత మఠ నిర్మాణాలు పూర్తయిన తర్వాత, పవిత్ర క్షేత్రమైన అయోధ్యను సందర్శించే శ్రీ రాయల భక్తులకు విలువైన సౌకర్యాలు, మద్దతు లభిస్తాయని, ఈ పవిత్ర భూమితో శ్రీ మఠానికి ఉన్న ఆధ్యాత్మిక అనుబంధం మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు....

## చిలకలదోన ఆంజనేయస్వామి తరపున అయోధ్య రామయ్యకు బియ్యం

**- చిలకలదోనలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు**

**- వాల్మీకి జయంతి సందర్భంగా అయోధ్యకు పవిత్ర బియ్యం - చిలకలదోన గ్రామస్తుల భక్తి**

**పెన్ పవర్,అక్టోబర్ 25:**





కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం చిలకలదోన గ్రామంలో వాల్మీకి జయంతి వేడుకలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అదేవిధంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయం తరపున పవిత్ర బియ్యాన్ని అయోధ్య రామయ్యకు పంపించారు. రామాయణ మహాకావ్యాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి రోజున ఇలా బియ్యం పంపడం ఎంతో విశేషమని గ్రామస్తులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుంటన్న, దబ్బ హనుమంతు, రామంజిని, పెద్దరాముడు, దత్తాత్రేయ, వీరేష్, ఈరన్న, హనుమప్ప, అంజిని, సిద్దయ్య గారి హనుమంతు, మాజీ సర్పంచ్ జె. హనుమంతు, విద్యా కమిటీ చైర్మన్ ముత్తన్న, బుజ్జన్న, విబిఎస్ ఈరన్న, మాజీ సర్పంచ్ జగన్, ఆకుల రామాంజనేయులు, శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పూజారి అరుణ్ స్వామి, శ్రీ శివాలయం పూజారి జె. యాగంటి స్వామి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**- సన్మార్గంలో నడవాలి - వాల్మీకి జయంతిలో నాయకుల పిలుపు**

**- వాల్మీకి మహర్షికి ఘన నివాళి - మంత్రాలయంలో వేడుకలు**

**పెన్ పవర్,అక్టోబర్ 25:**



కర్నూలు జిల్లా మంత్రాలయం పట్టణంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి. లక్ష్మన్న, టీడీపీ ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి పాల్గొని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి ప్రజలందరూ చెడు మార్గాన్ని వదిలి సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ వరదరాజులు, సింగిల్ విండో డైరెక్టర్ డీసీ తిమ్మప్ప, వాల్మీకి రాష్ట్ర ఉపాధ్యక్షులు బీవీ రవిచంద్ర, మాజీ ఎంపీటీసీ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.....

## డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి




**పెన్ పవర్,అక్టోబర్ 25:**




వరంగల్ నగరంలోని ఈ రోజు జాగృతి పోలీస్ కళా బృందం,వరంగల్ నగర పోలీస్ కమీషనర్ గారు,N శ్వేత IPS , ఆదేశాల మేరకు ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు,మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపయ్యపేట్ చమన్ గవర్నమెంట్ హై స్కూల్ లో మట్వాడ C I కరుణాకర్ రావు , మాట్లాడుతు చదువుకునే పిల్లలు గంజాయి డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు ఇటు వంటి చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దని, ఆడ పిల్లలు సోషల్ మీడియా కి దూరంగ వుండాలని, మొదటిగా చదువుపై దృష్టి పెట్టాలని, సైబర్ మోసాల బారిన పడవద్దని,మరియు రోడ్డు ప్రమాదాలు,డయల్ 112,షీ టీమ్స్, బాల్య వివాహాలు,ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, భరోసా, Good touch,Bad touch గురించి తెలియపరుస్తు, తల్లితండ్రులు చెప్పిన మాట వినాలని, సైబర్ మోసాలకు గురైతే సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని చెప్పినారు, పలు సామాజిక అంశాలపై పోలీస్ జాగృతి కళా బృందం వారు ఆలపించిన పాటలు ప్రతి ఒక్కరిని ఆలోచింప చేసాయి. తర్వాత అందరు కలిసి డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసినారు.

ఈ కార్యక్రమానికి మట్వాడ S I శ్రీనివాస్ గారు, Govt High school హెడ్ మాస్టర్ గారు,అధ్యాపక బృందం,కళా బృందం ఇంచార్జి ఉమెన్ ASI శ్రీమతి నాగమణి గారు, సభ్యులు, హెడ్ కానిస్టేబుల్స్,విలియమ్, వెంకటేశ్వర్లు, PC పూల్ సింగ్, హోమ్ గార్డ్స్,విక్రమ్ రాజు, చిరంజీవి, హైస్కూల్ పిల్లలు ఇతరులు, మొత్తం 250 మంది పాల్గొన్నారు.

## ఊపందుకున్న ఎన్నికల ప్రచారం



**పెన్ పవర్,అక్టోబర్ 25:**

స్థానిక ఎన్నికలకు సంబందించి ఎంపీటీసీ సభ్యుల ప్రచారం ఊపందుకుంది. ఈనెల 21 నుండి 23 వరకూ నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులుతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా ప్రచార పర్వం చేపట్టారు. నేటితో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో తుది వరకూ బరిలో ఉండే అభ్యర్థులు ఎవరో తెలియకపోయినా ఎవరికి వారు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. మండలంలోని 21 ఎంపీటీసీ సభ్యులకు గానూ 111 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం మొగల్తూరు పంచాయతీ పరిధిలో ఐదు ఎంపీటీసీల అభ్యర్థులు ఇంటింట ప్రచారం ముమ్మరం చేశారు. సెరేపాలెం కొత్తపాలెం ఇంటింటి ప్రచారంలో భాగంగా జడ్పిటిసి సభ్యురాలుగా పోటీ చేస్తున్న లోకం నాగలక్ష్మి నాని టిడిపి జనసేన గ్రామస్తులతో ఇంటింట ప్రకారం చేశారు

## కొత్తపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న తెలుగుదేశం జడ్పీటీసీ అభ్యర్థి.

## జడ్పీటీసీ అభ్యర్థి ప్రచారం ముమ్మరం.



**పెన్ పవర్,అక్టోబర్ 25:**



తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ మొగల్తూరు జడ్పీటీసీ అభ్యర్థిని లోకం నాగలక్ష్మి ఇంటింట ప్రచారం ముమ్మరం చేశారు. మండలంలోని కొత్తపాలెం, శేరేపాలెం, కెపిపాలెం, పేరుపాలెం, రామన్నపాలెం గ్రామాల్లో మ ండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, మామిడిశెట్టి సత్యనారాయణ, కలిదిండి కుమార్ బాబు, అంద్రాజు రామన్న తదితరులతోపాటు జనసేన మండల అధ్యక్షుడు కొల్లాటి గోపిలతో కలిసి ఆయా గ్రామాల్లో పెద్దలను కలిసి ఇంటింట ప్రచారాలు నిర్వహించారు.

## కొమురం భీం 86వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నాయకులు

**పెన్ పవర్,అక్టోబర్ 25:**



జల్ జంగల్ జమీన్ నినాదంతో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి ఆదివాసీల ఆస్తిత్వం హక్కుల కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన ఆదివాసీ పోరాట యోధుడు అమరవీరుడు కుంరం భీం గారి 86వ వర్ధంతి సందర్భంగా జన్నారం లో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

కొమరం భీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారుఈ కార్యక్రమంలో నాయకులు కొండుకూరి ప్రభుదాస్, మూల భాస్కర్ గౌడ్, తాళ్లపల్లి రాజేశ్వర్, జాడి గంగాధర్, ధమ్మ సామెల్, మోతే పురుషోత్తంతదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ మేడిగడ్డ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు.. ప్రాజెక్టులపై సరైన అవగాహన లేకుండానే మాట్లాడుతున్నారంటూ తీవ్ర విమర్శలు!



**పెన్ పవర్,అక్టోబర్ 25:**

తెలంగాణ రాష్ట్రంలో కీలకమైన సాగునీటి ప్రాజెక్టులు మరియు మేడిగడ్డ బ్యారేజ్ అంశంపై రాజకీయ దుమారం తీవ్రస్థాయిలో రేగుతోంది. తాజాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మేడిగడ్డ ప్రాజెక్టుపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా, విమర్శలకు తావునిచ్చేలా మారాయి.

జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీపై వ్యాఖ్యలు - మేడిగడ్డపై ఆందోళనకర ధోరణి:

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి సంబంధించి ఇంగ్లీష్ అక్షరాల ఉచ్చారణలో పొరపాట్లు చేస్తూ ఆయన చేసిన ప్రకటనలు పలు విమర్శలకు దారితీశాయి. మేడిగడ్డ కుంగిపోయినందున, అందులో నీటిని నిల్వ చేయడం అత్యంత ప్రమాదకరమని, ఒకవేళ భారీగా నీరు నిల్వ చేస్తే దిగువన ఉండే గ్రామాలు, ఊర్లు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ఆయన పేర్కొనడం ప్రజల్లో తీవ్ర భయాందోళనలకు కారణమవుతోంది.

అవగాహన లేమితోనే నేతల వ్యాఖ్యలు:

ప్రాజెక్టుల నిర్మాణం, ఇంజనీరింగ్ మరియు సాంకేతిక అంశాలపై క్షేత్రస్థాయిలో సరైన అవగాహన లేకుండనే అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నేతలు బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై రాజకీయ లబ్ధి కోసమే అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా పాలకుల తీరు ఉంటోందని రాజకీయ పరిశీలకులు తీవ్రంగా మండిపడుతున్నారు.

## తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆధార్, పాన్ కార్డ్ అప్‌డేట్‌పై రేవంత్ సర్కార్ కీలక ఆదేశాలు.. డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని స్పష్టీకరణ!

**పెన్ పవర్,అక్టోబర్ 25:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లకు సంబంధించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపుల్లో తీవ్రమైన జాప్యం జరుగుతోందంటూ వస్తున్న విమర్శలు మరియు ప్రజా వ్యతిరేకత నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ తరుణంలో ఉద్యోగులు, పింఛనుదారులు తమ వివరాలను సత్వరమే సరిచేసుకోవాలని ఆదేశాలు వెలువడ్డాయి.

**డిసెంబర్ 31లోగా ఆధార్, పాన్ వివరాల అప్‌డేట్ తప్పనిసరి:**

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్లు అందరూ ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీలోగా తమ ఆధార్ కార్డ్ మరియు పాన్ కార్డ్ వివరాలను ఇంటెగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐఎఫ్ఎంఎస్) పెన్షన్ మాడ్యూల్‌లో విధిగా అప్‌డేట్ చేయాలని అన్ని శాఖల హెచ్‌ఓడీలను (HODs) ప్రభుత్వం ఆదేశించింది.

**అక్రమ పెన్షన్లు, మరణించిన వారి రికార్డులపై నిఘా:**

ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు, అక్రమ పెన్షన్ల చెల్లింపులను మరియు ఇప్పటికే మరణించిన ఉద్యోగుల రికార్డులను గుర్తించి తొలగించేందుకు ఈ ప్రక్షాళన చర్యలు చేపట్టారు. రికార్డుల్లో పారదర్శకత కోసం అధికారులు తీసుకుంటున్న ఈ నిర్ణయంపై సర్వత్రా చర్చ జరుగుతోంది.

## తెలంగాణ మాదాపూర్‌లో వ్యభిచార ముఠా గుట్టురట్టు.. పాస్‌పోర్ట్, వీసా లేకుండా భారత్‌లోకి ప్రవేశించిన ముగ్గురు ఉజ్బెకిస్తాన్ మహిళల అరెస్ట్!

**పెన్ పవర్,అక్టోబర్ 25:**

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో అసాంఘిక కార్యకలాపాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని మరోసారి రుజువైంది. రాష్ట్రంలో పోలీసుల నిఘా వైఫల్యం కారణంగా నగరంలో వ్యభిచార ముఠాలు గుట్టుగా తమ కార్యకలాపాలను సాగిస్తున్నాయి. తాజాగా మాదాపూర్ పరిధిలో వెలుగుచూసిన ఉదంతం కలకలం రేపింది.

**మాదాపూర్‌లో సర్వీస్ అపార్ట్‌మెంట్‌పై పోలీసుల దాడి:**

హైదరాబాద్‌లోని మాదాపూర్ పరిధికి చెందిన చంద్రనాయక్ తండాలోని ఒక సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో వ్యభిచార ముఠా గుట్టు రట్టయింది. మాదాపూర్ మరియు కూకట్‌పల్లి ఎస్వోటీ పోలీసులు సంయుక్తంగా జరిపిన ఆకస్మిక దాడుల్లో ఈ వ్యభిచార దందా బయటపడింది.

**ఉజ్బెకిస్తాన్ మహిళల అరెస్ట్ - నేపాల్ మీదుగా అక్రమ ప్రవేశం:**

ఈ దాడుల్లో ఎలాంటి పాస్‌పోర్ట్, వీసా లేకుండా చట్టవిరుద్ధంగా భారత్‌లోకి ప్రవేశించిన ముగ్గురు ఉజ్బెకిస్తాన్ మహిళలను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు సరైన పత్రాలు లేకుండా నేపాల్ దేశం మీదుగా అక్రమంగా దేశంలోకి చొరబడినట్లు పోలీసుల విచారణలో తేలింది.

**ప్రధాన నిందితుడు పరారీ:**

ఢిల్లీకి చెందిన నాయక్ అనే వ్యక్తి ఈ మహిళలను దేశంలోకి రప్పించి, వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడైన నాయక్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు. నగరంలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నా ప్రభుత్వ యంత్రాంగం మరియు నిఘా వర్గాలు పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## తెలంగాణ ముగిసిన తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రుల కీలక భేటీ.. తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణంపై సానుకూల చర్చలు!



**పెన్ పవర్,అక్టోబర్ 25:**

తెలంగాణ మరియు మహారాష్ట్ర ముఖ్యమంత్రుల మధ్య అత్యంత కీలకమైన సమావేశం విజయవంతంగా ముగిసింది. ఇరు రాష్ట్రాల మధ్య చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు మరియు సరిహద్దు జల వివాదాలపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించారు.

**తుమ్మిడిహెట్టి బ్యారేజ్ ఎత్తు పెంపుపై సానుకూల చర్చలు:**

సమావేశంలో భాగంగా తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి.

బ్యారేజ్ ఎత్తును 152 మీటర్లకు పెంచే అంశంపై చర్చించగా, గతంలో కుదిరిన 148 మీటర్ల ఒప్పందంపై పునఃపరిశీలన చేయడానికి సానుకూలత వ్యక్తమైంది.

**ముంపు భూములకు పరిహారం మరియు అధికారుల కమిటీ:**

ప్రాజెక్టు నిర్మాణాల వల్ల ముంపునకు గురయ్యే భూములకు బాధితులకు తగిన పరిహారం చెల్లిస్తామని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ అంశాలన్నింటిపై సమగ్రంగా అధ్యయనం చేయడానికి ఇరు రాష్ట్రాల అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు.

**గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం:**

మరోవైపు, రానున్న డిసెంబర్ 7, 8, 9 తేదీలలో జరగనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాల్సిందిగా మహారాష్ట్ర ముఖ్యమంత్రిని తెలంగాణముఖ్యమంత్రిసాదరంగా ఆహ్వానించారు.

ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు మెరుగుపడే దిశగా ఈ భేటీ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

## గిరిజనుల జీర్ణక్రియపై శాస్త్రవేత్తల కీలక పరిశోధన.. ప్రపంచానికి తెలియని 813 కొత్త సూక్ష్మజీవుల గుర్తింపు!

**పెన్ పవర్,అక్టోబర్ 25:**

హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు గిరిజన తెగలపై జరిపిన అధ్యయనంలో ఆశ్చర్యకర విషయాలు వెల్లడయ్యాయి. ఆధునిక ప్రపంచానికి దూరంగా ఉన్న గిరిజనుల జీర్ణశక్తి మరియు ఆరోగ్య రహస్యాలపై ఈ పరిశోధన కొత్త విషయాలను వెలుగులోకి తెచ్చింది.

**చెంచు, సవర తెగలపై శాస్త్రవేత్తల అధ్యయనం:**

చెంచు, సవర తెగల వారిలో ఇప్పటికీ సంప్రదాయ జీర్ణశక్తి, రోగనిరోధక వ్యవస్థ పదిలంగా ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు.



2023 నుంచి దాదాపు రెండేళ్ల పాటు 234 మందిపై జరిపిన ఈ పరిశోధనలో, ఆధునిక ప్రభావం ఉన్న వారిలో కూడా ప్రాచీన జీర్ణక్రియ శక్తి చెక్కుచెదరలేదని తేలింది.

**813 కొత్త సూక్ష్మజీవుల గుర్తింపు మరియు ప్రచురణ:**

ఈ పరిశోధనలో భాగంగా ప్రపంచానికి ఇప్పటివరకు తెలియని 813 కొత్త సూక్ష్మజీవులను శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

ఈ పరిశోధనకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రముఖ విజ్ఞాన శాస్త్ర పత్రిక బీఎస్సీలో ప్రచురితమయ్యాయి.

## హీటర్‌తో నీళ్లు వేడి చేస్తుండగా కరెంట్ షాక్..మహిళ మృతి..!



**పెన్ పవర్,అక్టోబర్ 25:**

హైదరాబాద్‌లోని బోరబండ భరత్‌నగర్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. హీటర్‌తో నీళ్లు వేడి చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై ఆయేషా సిద్దిఖ్ (26) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.

**స్టీల్ మగ్‌తో నీళ్లు తీస్తుండగా ప్రమాదం:**

స్టీల్ మగ్‌తో నీళ్లు తీస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది.

ఘటన సమయంలో ఆమె భర్త అబ్దుల్ రవూఫ్ బయటకు వెళ్లారు.

**కుటుంబ నేపథ్యం మరియు పోస్ట్‌మార్టం:** రెండేళ్ల క్రితమే వివాహం కాగా, బాధితురాలికి ఏడాది వయసున్న కుమారుడు ఉన్నాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా కండక్టర్‌పై దాడికి నిరసనగా మధిరలో ఆర్టీసీ కార్మికుల ఆందోళన విధి నిర్వహణలో ఉన్న కార్మికులకు భద్రత కల్పించాలి: డిపో జేఏసీ నాయకులు




**పెన్ పవర్,అక్టోబర్ 25:**

మధిర: మణుగూరు ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న మహిళా కండక్టర్ ప్రవళికపై ప్రయాణికురాలు దాడికి పాల్పడిన ఘటనను నిరసిస్తూ మధిర ఆర్టీసీ డిపో ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేపట్టారు. చిల్లర విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో మహిళా కండక్టర్‌ను బస్సు ద్వారం నుంచి బయటకు నెట్టివేసి దాడి చేయడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు.

ఈ ఘటనకు నిరసనగా మధిర డిపో ద్వారం వద్ద కార్మికులు నిరసన తెలిపారు.

విధులకు హాజరైన కార్మికులంతా తొలి బస్సు నుంచే నల్ల బ్యాడ్జీలు ధరించి తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఐక్య కార్యాచరణ సమితి నాయకులు మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం రవాణా సేవలు అందిస్తున్న ఆర్టీసీ కార్మికులపై దాడులను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు విధి నిర్వహణలో పూర్తి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ఆర్టీసీ యాజమాన్యంపై ఉందన్నారు. కండక్టర్ ప్రవళికపై దాడికి పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధితురాలికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ సమితి నాయకులు తమ్మినేని రామారావు, షేక్ నాగుల్ మీరా, సీహెచ్. కోటయ్య, కిరణ్ బాబు, జి. ఎలియాస్, ఎస్.ఎస్. రావు, సత్యనారాయణ, హరికృష్ణ, శేషయ్య,సుజాత, లక్ష్మి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ సాగులో ప్రతిభ.. మధిర రైతుకు అంతర్జాతీయ పురస్కారం నిదానపురం రైతు సురేంద్రరెడ్డికి ప్రోగ్రెసివ్ ఫార్మర్ అవార్డు

**పెన్ పవర్,అక్టోబర్ 25:**

మధిర: ఖమ్మం జిల్లా మధిర మండలం నిదానపురం గ్రామానికి చెందిన రైతు వెట్టివెల్ల సురేంద్రరెడ్డికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. గోవాలోని పనాజీలో అక్టోబర్ 23 నుంచి 25 వరకు నిర్వహించిన 9వ ఆసియా పీజీపీఆర్ అంతర్జాతీయ సదస్సులో ఆయనకు ప్రోగ్రెసివ్ ఫార్మర్ అవార్డును ప్రదానం చేశారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతోపాటు నేల ఆరోగ్య పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషిని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. అంతర్జాతీయ సదస్సులో అవార్డు అందుకోవడంతో నిదానపురం గ్రామంతోపాటు ఖమ్మం జిల్లాకు గుర్తింపు లభించినట్లయింది.



## మధిర రాజకీయాల్లో లింగాల కమల్‌రాజ్‌ది ప్రత్యేక ప్రస్థానం

**పెన్ పవర్,అక్టోబర్ 25:**

మధిర రాజకీయాల్లో లింగాల కమల్‌రాజ్ కీలక పాత్ర పోషించారు. ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్‌గా, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పనిచేశారు. సీపీఎంతో రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, టీఆర్ఎస్, బీఆర్ఎస్‌లలో కొనసాగారు.

మధిర అసెంబ్లీ ఎన్నికల్లో 2009, 2014, 2018, 2023 సంవత్సరాల్లో పోటీ చేశారు. 2009లో భట్టి విక్రమార్కపై 1,417 ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి చెందారు. 2018లో 77,031, 2023లో 73,518 ఓట్లు సాధించారు.మున్సిపల్ రాజకీయాలు, పార్టీ నిర్మాణం, కార్యకర్తలతో సంబంధాల కొనసాగింపులో ఆయన పాత్ర ఉందని అనుచరులు పేర్కొంటున్నారు. మధిరలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లోనూ ఆయన కృషిని ప్రస్తావిస్తున్నారు.

55వ జన్మదినం సందర్భంగా కమల్‌రాజ్‌కు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.



## బంగారుపాళ్యం మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థులకు బీ -ఫారాలు అందజేత




**పెన్ పవర్,అక్టోబర్ 25:**

పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ అధ్వర్యంలో ఈ రోజు ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మి కి పార్టీ నాయకులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల పార్టీ కన్వీనర్ పాలేరు రామచంద్రారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా,మాజీ వైస్ ఎంపిపి శిరీష్ రెడ్డి, బంగారుపాళ్యం ఎంపీటీసీ2 అభ్యర్థి సర్దార్, నాయకులు ధామస్, దత్తాత్రేయ రెడ్డి, పాలాక్షి రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన కీలకమైన బీ-ఫారాల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అభ్యర్థులు పాల్గొని ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములయ్యారు.

# మేయర్ జడ్పీ రెండూ జనసేనకేనా ?




**విజయవాడ, అక్టోబరు 26, పెన్ పవర్:** ఉత్తరాంధ్రాలో తన రాజకీయ బలాన్ని చాటుకోవాలని జనసేన పార్టీ చూస్తోంది. జనసేనకు ఉభయ గోదావరి జిల్లాల తరువాత రాజకీయంగా ఎదిగేందుకు ఎక్కువ స్కోప్ ఉన్న ప్రాంతం ఉత్తరాంధ్రా అని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఉత్తరాంధ్రాలో తూర్పు కాపు సామాజిక వర్గం ఎక్కువ. మెజారిటీ నియోజకవర్గాలలో వారి ప్రభావం అధికంగా ఉంటుంది. దాంతో జనసేన 2024 ఎన్నికల్లో కూడా ఉత్తరాంధ్రాలోని మొత్తం 34 అసెంబ్లీ సీట్లలో ఆరు సీట్లు పొత్తులో భాగంగా తీసుకుని ఆరుకు ఆరూ గెలిచింది. ఇక స్థానిక సంస్థల ఎన్నికల్లో చూస్తే ఉత్తరాంధ్రాలో విజయనగరం మేయర్ సీటుని ఆ పార్టీ ఆశించింది అని ప్రచారం లో ఉంది. అయితే అక్కడ టీడీపీ పోటీ చేస్తోంది. దాంతో శ్రీకాకుళం మేయర్ సీటు కేటాయించారు. ఇపుడు జడ్పీ పీఠాలలో కూడా తమకు న్యాయమైన వాటాను జనసేన కోరుతోంది అని వార్తలు వస్తున్నాయి.

**అక్కడ నుంచేనా :**
అయితే శ్రీకాకుళం జెడ్పీ పీఠం కూడా జనసేనకు కేటాయిస్తున్నారు అన్న ప్రచారం ఇపుడు గట్టిగా వినిపిస్తోంది. నామినేషన్ల స్క్రూటినీ కూడా పూర్తి అయింది. ఇక నామినేషన్ల ఉపసంహరణ కంటే ముందు బీ ఫారాలు తమ పార్టీ నేతలకు ఇవ్వాలని కూటమిలోని మూడు పార్టీలు చూస్తున్నారు. ఏపీలో మొత్తం 28 జెడ్పీ చైర్మన్ పదవులు ఉన్నాయి. అందులో ఎవరికి ఎన్ని అన్న దాని మీద చంద్రబాబు పవన్ పీవీఎన్ మాధవ్ చర్చిస్తున్నారు అని అంటున్నారు. అయితే జనసేన ఆరు జెడ్పీ చైర్మన్ సీట్లు పట్టుబడుతోంది అని అంటున్నారు. అందులో ఉత్తరాంధ్రాలో శ్రీకాకుళం ఒకటి అని అంటున్నారు. దాంతో అదే కనుక జరిగితే మేయర్ తో పాటు జెడ్పీ పీఠం కూడా జనసేనకే దక్కుతోంది అని అంటున్నారు.

**సుడా చైర్మన్ సతీమణికి :**
జెడ్పీ చైర్మన్ పదవిని జనసేనకు కేటాయిస్తారు అన్న ఊహాగానాల మధ్య సుడా చైర్మన్ అయిన కొరికాన రవికుమార్ సతీమణి కొరికాన భవానీ చేత ఎల్ ఎస్ పేట జెడ్పీటీసీగా నామినేషన్ హడావుడిగా వేయించారు అని గుర్తు చేస్తున్నారు. అంతే కాదు జిల్లాలో నాలుగు జెడ్పీటీసీలు జనసేనకు కేటాయించారు. అయితే ఈ పదవి విషయంలో టీడీపీలో కూడా పోటీ ఎక్కువగా ఉంది అని అంటున్నారు. ఆముదాలవలస నుంచి మెట్ట సుజాత జెడ్పీటీసీగా నామినేషన్ దాఖలు చేశారు. ఆమె టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా ఉన్నారు.

**టీడీపీలో చర్చ :**
అయితే జడ్పీ చైర్మన్ పదవి కనుక జనసేనకు కేటాయిస్తే డిసెంబర్ లో జరిగే మేయర్ పదవిని టీడీపీకి కేటాయించాలని ఆ పార్టీ కోరుతోంది. రెండు కీలక పదవులూ పొత్తులో భాగంగా జనసేనకు ఇస్తే టీడీపీలో ద్వితీయ శ్రేణి నాయకులకు ఏమి ఉంటుందని తమ్ముళ్ళు అంటున్నారు. పైగా రెండు పదవులు మహిళలకు రిజర్వ్ కావడంతో చాలా మంది సీనియర్లు పోటీ చేయలేకపోయారు అని అంటున్నారు. తమ వారసులకు అయినా పదవులు దక్కించుకోవాలని చూస్తున్నారు. అయితే టీడీపీ అధినాయకత్వం నిర్ణయమే ఫైనల్ అని అంటున్నారు. జనసేనకు ఉత్తరాంధ్రాలో రెండు జెడ్పీలు ఇస్తారని అందులో ఒకటి శ్రీకాకుళం, రెండవది అల్లూరి జిల్లా అని చెబుతున్నారు. మొత్తం ఆరు జెడ్పీలు ఉంటే ఇందులో విజయనగరం, విశాఖ, అనకాపల్లి, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచి టీడీపీ పోటీ చేస్తుందని చెబుతున్నారు. దాంతో శ్రీకాకుళం జెడ్పీ జనసేనకు ఖరారు అయినట్లే అన్న మాట గట్టిగా వినిపిస్తోంది.

# రాజు గారి అమ్మాయి ప్రెస్టేజ్ గా మేయర్ సీటు !



**విజయవాడ, అక్టోబరు 26, పెన్ పవర్:** విజయనగరం మేయర్ సీటుని టీడీపీ గెలుచుకోవాలని పట్టుదలగా ఉంది. అయితే పార్టీతో పాటుగా విజయనగరం టీడీపీ శాసనసభ్యులు, కేంద్ర మాజీ మంత్రి, గోవా గవర్నర్ అయిన పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తె అయిన అదితి గజపతిరాజు కూడా ప్రతిష్టగానే తీసుకున్నారు అని అంటున్నారు. రేసులో ఎంతో మంది ఉంటే ఆమె ఏరి కోరి అవనాపు భార్గవిని ఎంపిక చేశారు. విజయనగరం మేయర్ సీటు జనరల్ మహిళకు కేటాయించారు. దాంతో బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళకు టీడీపీ మేయర్ సీటుని ఇచ్చింది. ఇక అవనాపు కుటుంబం టీడీపీలో చాలా కాలంగా పనిచేస్తోంది. దాంతో ఆ ఫ్యామిలీకి న్యాయం చేయడానికి కూడా అదితి గజపతిరాజు ఈ ఎంపిక చేశారు అని చెబుతున్నారు.

**తొలిసారి జనంలోకి :**
ఇక విజయనగరం నుంచి టీడీపీ మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అవనాపు భార్గవి రాజకీయాల్లోకి తొలిసారి ఎంట్రీ ఇచ్చారు. అయితే ఆమె ఒక బలమైన రాజకీయ కుటుంబ నేపథ్యం నుండి వచ్చారు. ఆమె టీడీపీ సీనియర్ నాయకుడు అవనాపు విజయ్ భార్య. అలాగే విజయనగరం మాజీ మున్సిపల్ చైర్మన్ దివంగత అవనాపు సూరిబాబు కోడలుగా జనానికి పరోక్షంగా పరిచితులు. ఇక ఈ ఎన్నికల్లో ఆమెకు కూటమి పార్టీల మొత్తం మద్దతు దక్కుతోంది. ఆమె చురుకుగా జనంలో తిరుగుతున్నారు. అంతే కాదు తన గెలుపు మీద ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**మేయర్ మాదే :**
విజయనగరం మేయర్ పీఠం టీడీపీ కూటమిదే అని అవనాపు భార్గవి ధీమా వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో కూటమి ఉండడం, రాజకీయ సామాజిక సమీకరణలు అన్నీ సరిపోవడం చిన్న శ్రీను వర్గం అంతా మద్దతుగా నిలవడం టీడీపీకి ప్లస్ పాయింట్లుగా ఉన్నాయి. అయితే ఆమెకు రాజకీయ అనుభవం లేదని వైసీపీ విమర్శలు చేస్తోంది. అవతల వైపు మాజీ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి కుమార్తె డిప్యూటీ మేయర్ గా అయిదేళ్ల పాటు పనిచేసిన కోలగట్ల శ్రావణి బరిలో ఉన్నారు. ఆమెకు రాజకీయ పాలన అనుభవం ఉంది, దాంతో ఆ విషయంలో వైసీపీ తమకు జనం సపోర్టు ఉంటుందని భావిస్తోంది. కానీ బీసీ ఓటర్లు ఎక్కువగా ఉన్న విజయనగరం కార్పొరేషన్ లో టీడీపీ కూటమిదే విజయం అని ఆ పార్టీ నేతలు అంటున్నారు.

**ఒక్క చాన్స్ అంటూ :**
ఇక ఎన్నికల ప్రచారంలో అవనాపు భార్గవి తనకు ఒక్క చాన్స్ ఇస్తే విజయనగరాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని అందువల్ల అభివృద్ధి తమతోనే సాధ్యమని కూడా చెబుతున్నారు. అయిదేళ్ళ వైసీపీ పాలనలో విజయనగరం కార్పోరేషన్ అభివృద్ధి చెందలేదని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చిన రెండేళ్ళలోనే విజయనగరంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేస్తున్నారు.

**అదితి సైతం :**
ఇదిలా ఉంటే అదితి గజపతిరాజు మేయర్ ఎన్నిక అంతా తానే అయి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎక్కడా తగ్గేది లేదన్నట్లుగా ప్రచారం పర్వంలో దూసుకుని పోతున్నారు. విజయనగరం రాజుల కంచుకోట.

వారు ఎవరి పేరు చెబితే వారే అధికారం అందుకుంటారు. అలా పూసపాటి వారి వారసత్వాన్ని కొనసాగిస్తున్న అదితి గజపతిరాజు ఈసారి మేయర్ పీఠాన్ని గెలిచి తన సత్తా చాటాలని చూస్తున్నారు. ఒక విధంగా చూస్తే అటు కోలగట్ల వీరభద్రస్వామి వైసీపీ వైపు నుంచి ఉన్నారు. తన కుమార్తె గెలుపు కోసం ఆయన గట్టిగా కృషి చేస్తున్నారు. ఇక్కడ అదితి గజపతిరాజు ప్రతిష్ట గా తీసుకున్నారు. ఇలా 2024 తరువాత మరోసారి ఈ ఇద్దరి మధ్యనే మేయర్ పీఠం కోసం పరోక్షంగా పోరు సాగుతోంది అని అంటున్నారు.

# జెడ్పీ ఎన్నికల్లో వారసులొస్తున్నారు...

**విశాఖపట్టణం, అక్టోబరు 26, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా పరిషత్ ఎన్నికలు రాజకీయ వారసులకు వేదికగా మారుతున్నాయి. భవిష్యత్తులో ఎమ్మెల్యేలు, ఎంపీలుగా ఎదగాలని ఆశిస్తున్న పలువురు నేతల కుటుంబ సభ్యులు జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే రాజకీయాల్లో కీలక పదవులు చేపట్టిన నాయకులు తమ కుటుంబ సభ్యులను ఎన్నికల బరిలోకి దింపడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా అధికార కూటమి పార్టీల్లో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తుండటంతో, ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్న ద్వితీయ శ్రేణి నాయకుల్లో అసంతృప్తి పెరుగుతోందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోందిజిల్లా పరిషత్ అధ్యక్ష పదవిని భవిష్యత్తు రాజకీయాలకు పునాదిగా భావిస్తున్న పలువురు నేతలు తమ కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించాలని ప్రయత్నిస్తున్నారు. మరోవైపు వైసీపీలోనూ పలువురు నాయకుల వారసులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే పార్టీ ఉనికిని కాపాడుకోవడం, స్థానికంగా తమ బలాన్ని నిలబెట్టుకోవడం కూడా ఈ పోటీ వెనుక కారణాలుగా విశ్లేషణలు వినిపిస్తున్నాయి.ఉత్తరాంధ్రలోని విజయనగరం జిల్లాలో జడ్పీ అధ్యక్ష పదవిపై ఆసక్తికరమైన పోటీ కనిపిస్తోంది. సీనియర్ నేత, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు కోడలితోపాటు, మాజీ జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను కుమార్తె సిరి సహస్ర, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు కుమార్తె చంద్రకళ నామినేషన్లు దాఖలు చేశారు. వైసీపీకి చెందిన మాజీ మంత్రి బొత్స కుటుంబ సభ్యులు కూడా నామినేషన్లు వేయడంతో పోటీపై ఉత్కంఠ నెలకొంది.అనకాపల్లిజిల్లాలోనూ కుటుంబ రాజకీయాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు భార్య అరుణ, కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ భార్య సత్యవతి, జనసేన నేత సుందరపు సతీష్ భార్య జడ్పీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కుమార్తె తేజశ్వి కూడా నామినేషన్ వేశారు.గోదావరి జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గొల్లపల్లి అమూల్య పోటీలో ఉండగా, కాకినాడలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పేరు తెరపైకి వచ్చింది. పశ్చిమగోదావరి జిల్లాలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ కుమారుడు పితాని వెంకట్, ఏలూరులో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కుమార్తె నవ్య, మాజీ ఎంపీ మాగంటి బాబు సతీమణి పద్మావతి పోటీకి సిద్ధమయ్యారు.రాయలసీమలోనూ వారసుల సందడి పెరిగింది. సత్యసాయి జిల్లాలో పరిటాల శ్రీరామ్, నంద్యాల జిల్లాలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోదరుడు రాజారెడ్డి, కర్నూలులో కేఈ ప్రభాకర్ కుమారుడు రుద్రఫణి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ పరిణామాలతో పార్టీ కోసం చాలాకాలంగా పనిచేస్తున్న నాయకుల్లో తమకు అవకాశాలు తగ్గిపోతాయనే ఆందోళన నెలకొంది. కొత్త పదవులు వస్తాయని ఆశించిన వారికి కుటుంబ రాజకీయాలు అడ్డంకిగా మారుతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు నేతలు తమ జిల్లాల్లో రాజకీయ పట్టు నిలబెట్టుకోవడానికి వారసులను ముందుకు తీసుకొస్తుండగా, మరికొందరు భవిష్యత్తులో మంత్రి పదవులు పొందేందుకు పార్టీ నాయకత్వంపై ఒత్తిడి పెంచే వ్యూహంలో ఉన్నారని చర్చ సాగుతోంది. అయితే చివరకు ఎవరికి అవకాశం దక్కుతుందనేది ఆయా పార్టీల అధిష్టానాల నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది

## గజరాత్ ను మించిపోతున్న ఆంధ్రా

**విజయవాడ, అక్టోబరు 26, పెన్ పవర్:**
ఏపీ పోర్టులు 210 మిలియన్ మెట్రిక్ టన్నుల సరకు రవాణాతో దేశంలోనే రెండో స్థానంలో నిలిచాయి. నౌకల టర్న్ ఎరౌండ్ సమయం తగ్గించడం, వసతులు మెరుగుపడటంతో గత ఏడాదితో పోలిస్తే సరకు రవాణాలో 12 శాతం పెరుగుదల నమోదైంది. రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ పోర్టులు పూర్తైతే మరో 109 ఎంఎంటీల సామర్థ్యం అదనంగా అందుబాటులోకి వస్తుంది. ఈ లక్ష్యాలు నెరవేరితే నాన్-మేజర్ పోర్టుల సరకు రవాణాలో మొదటి స్థానంలో ఉన్న గుజరాత్‌ను ఆంధ్రప్రదేశ్ త్వరలోనే దాటేయడం ఖాయంగా కనిపిస్తోంది.సముద్ర వాణిజ్యంలో ఆంధ్రప్రదేశ్ రికార్డు స్థాయిలో దూసుకుపోతోంది. 2025-26 సంవత్సరానికిగానూ రాష్ట్రంలోని పోర్టుల ద్వారా సుమారు 210 మిలియన్ మెట్రిక్ టన్నుల (వీమీ) సరకు రవాణా జరగడంతో రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. నాన్-మేజర్ పోర్టుల కార్గో సామర్థ్యంలో ప్రస్తుతం గుజరాత్ టాప్ 1లో ఉంది. ఏపీ వ్యూహాత్మక అడుగులతో భవిష్యత్తులో గుజరాత్‌ను వెనక్కి నెట్టి నెంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకునే దిశగా పయనిస్తోందని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ కమర్షియల్ ఇంటెలిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్-డీజీసీఐఎస్ (తాజా లెక్కలు స్పష్టం చేస్తున్నాయి.2025-26 సంవత్సరానికి పోర్టుల ద్వారా సుమారు 210 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణా అయింది. 2024-25తో పోలిస్తే ఇది సుమారు 12 శాతం ఎక్కువ. దేశంలో నాన్- మేజర్ పోర్టుల సరకు రవాణా సామర్థ్యంలో గుజరాత్ ప్రథమ స్థానంలో ఉంది. ఏపీ రెండో స్థానంలో నిలిచింది. ఈ వివరాలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ కమర్షియల్ ఇంటెలిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్-డీజీసీఐఎస్ రీసెంట్‌గా వెల్లడించింది.విశాఖ మేజర్ పోర్టు నుంచి 91.17 ఎంఎంటీల రవాణా జరిగింది. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చి చూస్తే ఇది 10.35 శాతం పెరుగుదల. గతంలో రవాణా కేవలం 82.62 ఎంఎంటీలుగా ఉంది. ఈ ఏడాది రాష్ట్రంలోని నాన్-మేజర్ పోర్టుల ద్వారా 118.83 ఎంఎంటీల రవాణా జరిగింది. నౌకల టర్న్ ఎరౌండ్ టైమ్‌ని తగ్గించడం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తుంది.కాగా ప్రస్తుతం విశాఖ పట్నం, గంగవరం, కృష్ణపట్నం తదితర పోర్టుల మొత్తం సామర్థ్యం 327.5 ఎంఎంటీలు. అందులో కేవలం 64.12 శాతం మాత్రమే వినియోగించుకోవడం జరుగుతుంది. ఈ పూర్తి సామర్థ్యాన్ని వాడుకోవాల్సి ఉంది. దీంతోపాటు కొత్తగా నిర్మాణంలో ఉన్న రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ పోర్టుల తొలిదశ పనులు పూర్తయితే అదనంగా మరో 109 ఎంఎంటీల సామర్థ్యం అందుబాటులోకి వస్తుంది. 2026-27 నాటికి నాన్-మేజర్ పోర్టుల సామర్థ్యాన్ని 191 ఎంఎంటీల నుంచి 285 ఎంఎంటీలకు పెంచాలన్న ఏపీ మారిటైం పాలసీ లక్ష్యం నెరవేరితే, దేశ కార్గో రవాణాలో గుజరాత్‌కు ఏపీ గట్టి పోటీ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

## తిరుమలలో సగానికి తగ్గిన నీటి నిల్వలు

**తిరుమల అక్టోబరు 26, పెన్ పవర్:**
తిరుమలలో నీటి అవసరాలను తీర్చేందుకు పాపవినాశనం, గోగర్భం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార జలాశయాలు ఉన్నాయి. ఈ ఐదు రిజర్వాయర్లలో కలిపి 21.60 లక్షల గ్యాలన్ల నీటిని వినియోగించగా.. 40.08 లక్షల గ్యాలన్ల నీరు అదనంగా నిల్వ ఉందని టీటీడీ తెలిపింది. దీంతో తిరుమల ముఖ్యమైన ఐదు జలాశయాల్లో 61.68 లక్షల గ్యాలన్ల నీటి పెరుగుదల ప్రధాన నీటి వనరులుగా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌నినో ప్రభావం కనిపిస్తోంది.. ఈ ఏడాది సరైన వర్షాలు లేకపోవడంతో నీళ్ల సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందంటున్నారు. తిరుమల నీటి అవసరాల కోసం కొన్ని జలాశయాలు ఉన్నాయి.. తిరుమలలో పాపవినాశనం, గోగర్భం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార జలాశయాలు ప్రధాన నీటి వనరులుగా ఉన్నాయి.. వీటిలో నీటిమట్టం గురించి టీటీడీ స్పష్టత ఇచ్చింది. తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాల్లో శుక్రవారం వరకు మొత్తం 61.68 లక్షల గ్యాలన్ల నీటి మట్టం పెరిగిందని టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఐదు జలాశయాల్లో కలిపి 21.60 లక్షల గ్యాలన్ల నీటిని వినియోగించగా, 40.08 లక్షల గ్యాలన్ల నీరు అదనంగా నిల్వ ఉందని తెలిపారు.పాపవినాశనం డ్యామ్ నిల్వ సామర్థ్యం 5,240.00 లక్షల గ్యాలన్లు కాగా.. అంతకముందు 2,667.39 లక్షల గ్యాలన్లు ఉంటే.. ప్రస్తుత నిల్వ 2,688.35 లక్షల గ్యాలన్లకు పెరిగింది.. పెరిగిన నీరు 20.96 లక్షల గ్యాలన్లుగా ఉంది. వినియోగం 14.10 లక్షల గ్యాలన్లు ఉంది.. మిగులు నీరు 6.86 లక్షల గ్యాలన్లుగా ఉంది. గోగర్భం డ్యామ్ నిల్వ సామర్థ్యం 2,833.10 లక్షల గ్యాలన్లు కాగా.. గత రోజు నిల్వ 499.06 లక్షల గ్యాలన్లు ఉన్నాయి.. ప్రస్తుత నిల్వ 508.31 లక్షల గ్యాలన్లుగా ఉంది.. పెరిగిన నీరు 9.25 లక్షల గ్యాలన్లు కాగా, వినియోగం 7.50 లక్షల గ్యాలన్లుగా ఉంది.. మిగులు నీరు 1.75 లక్షల గ్యాలన్లు.ఆకాశగంగ డ్యామ్‌లో నిల్వ సామర్థ్యం 685.00 లక్షల గ్యాలన్లు ఉంటే.. గత రోజు నిల్వ 24.07 లక్షల గ్యాలన్లుగా ఉందని తెలిపారు. ప్రస్తుత నిల్వ 30.40 లక్షల గ్యాలన్లు కాగా.. పెరిగిన నీరు 6.33 లక్షల గ్యాలన్లు.. వినియోగం 0.00 లక్షల గ్యాలన్లు.. మిగులు నీరు 6.33 లక్షల గ్యాలన్లుగా ఉంది. కుమారధార డ్యామ్ నిల్వ సామర్థ్యం 4,259.01 లక్షల గ్యాలన్లు కాగా.. గత రోజు నిల్వ 338.84 లక్షల గ్యాలన్లుగా ఉంది. ప్రస్తుత నిల్వ 363.98 లక్షల గ్యాలన్లు కాగా.. పెరిగిన నీరు 25.14 లక్షల గ్యాలన్లుగా ఉంది. వినియోగం 0 గ్యాలన్లు కాగా.. మిగులు నీరు 25.14 లక్షల గ్యాలన్లుగా ఉంది. పసుపుధార డ్యామ్ నిల్వ సామర్థ్యం 1,287.54 లక్షల గ్యాలన్లు కాగా.. గత రోజు నిల్వ 24.38 లక్షల గ్యాలన్లుగా ఉంది. ప్రస్తుత నిల్వ 24.38 లక్షల గ్యాలన్లు కాగా.. నీరు పెరగలేదు.. వినియోగం లేదు, మిగులు నీరు 0 గ్యాలన్లుగా ఉంది.మొత్తంగా ఐదు జలాశయాల్లో 61.68 లక్షల గ్యాలన్ల నీరు పెరగ్గా, 21.60 లక్షల గ్యాలన్ల నీరు వినియోగమైంది. ప్రస్తుతం 40.08 లక్షల గ్యాలన్ల నీరు మిగులుగా ఉంది. ఆకాశగంగ డ్యామ్ పరిధిలో 8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సమయంలో 7.02 లక్షల గ్యాలన్లు, నవరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో 148.48 లక్షల గ్యాలన్ల నీరు అదనంగా చేరింది. అక్టోబర్ 23వ తేదీ వరకు మొత్తం 244.46 లక్షల గ్యాలన్ల నీరు అదనంగా చేరిందని టీటీడీ తెలిపింది.

## కమలంలో కలవరం...

**విశాఖపట్టణం, అక్టోబరు 26, పెన్ పవర్:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి భయం పట్టుకుంది. మూడు పార్టీల మధ్య సమన్వయం కుదురుతుందా? అన్నది వారి భయానికి కారణం. ఎందుకంటే గత శాసనసభ ఎన్నికల్లో తమ సీట్లను పొత్తులో భాగంగా తీసుకున్నారని పలు చోట్ల టీడీపీ నేతలు గుర్రుగా ఉన్నారు. దీంతో ఈ ఎన్నికల్లో వాళ్లు రివెంజ్ తీసుకుంటారేమోనన్న ఆందోళన బీజేపీ నేతల్లో స్పష్టంగా కనిపిస్తుంది. అనేక నియోజకవర్గాల్లో బీజేపీకి, టీడీపీ నేతలకు మధ్య సయోధ్య లేకపోవడంతో ఈ అనుమానాలకు ప్రధాన కారణంగా చూడాలి.అయితే స్థానిక సంస్థల ఎన్నికలలోనూ పొత్తులో భాగంగా తమ సీట్లలో కమలం పార్టీ వాళ్లు వచ్చి కూర్చున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. బీజేపీకి ఆంధ్రప్రదేశ్ లో ఓటు బ్యాంకు తక్కువే. టీడీపీ, జనసేనలపైనే ఆధారపడి గెలవాల్సి ఉంటుంది. ఒక ఉదాహరణ చూస్తే బీజేపీ నేతలు కూడా అలాగే ఉన్నారు. కోస్తా జిల్లాకు చెందిన ఒక బీజేపీ శాసనసభ్యుడు వైసీపీ నుంచి వచ్చిన వారిని నేరుగా టీడీపీలోకి పంపడం ఈ సందర్భంగా కొందరు గుర్తు చేసుకుని మరీ ఆందోళన చెందుతున్నారు. కూటమిగా పోటీ చేస్తున్నప్పటికీ ఎక్కడో లోపల బ్యాక్ స్టాబింగ్ జరుగుతుందన్న ఆందోళన మాత్రం నెలకొని ఉంది. ఆంధ్రప్రదేశ్ జరుగుతున్న పట్టణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు కలిసి కూటమిగా పోటీ చేస్తున్నాయి.బీజేపీ ఇటీవల తన అభ్యర్థుల తొలి జాబితాను కూడా విడుదల చేసింది అనంతపురం మేయర్ అభ్యర్థిగా కోట్ల అజేష్ బాబు సహా పలు మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాలకు పేర్లు ఖరారు చేసింది. కానీ ఓట్ల బదిలీ అనేది ఈ ఎన్నికల్లో ప్రధాన అంశంగా మారనుంది. ఇప్పుడు పదవి బీజేపీకి అప్పగిస్తే భవిష్యత్ లో ఇదే స్థానాన్ని బీజేపీ కోరుకునే అవకాశముందని కూడా టీడీపీ నేతలు ఆందోళన చెందుతున్నారు. అందుకే ఈ ఎన్నికల్లో సహాయ నిరాకరణ చేస్తారని, ప్రచారంలో నేతలు పాల్గొన్నా ఓటు బ్యాంకు తమకు బదిలీ కావడంపై అనేక సందేహాలను బీజేపీ రాష్ట్ర నేతలే వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. అయితే స్థానికంగా ఉన్న నేతలను సమన్వయం చేసుకుని వెళ్లాలని చంద్రబాబు సూచించినట్లు తెలిసింది.... జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీలు కూడా ఎంత మాత్రం తమకు అనుకూలంగా ఓట్లు వచ్చే విధంగా వ్యవహరిస్తారన్న అనుమానాలను కమలనాథులను పట్టిపీడిస్తున్నాయి. అయితే ఎవరికీ చెప్పుకోలేని బాధ. పార్టీ అగ్రనాయకత్వం మాత్రం పార్టీ పట్ల అనుకూలంగానే ఉంది. కానీ టీడీపీలోని కింది స్థాయి నాయకులు మమాత్రం కలసి రావడం లేదు. శాసనసభ ఎన్నికలు వేరు. స్థానిక సంస్థల పోరు వేరు. రేపు పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ కార్యకర్తలు ఏ మాత్రం తమతో కలసి వస్తారన్న దానిపై కూడా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ నాయకత్వం కేవలం కూటమిలో పొత్తులో భాగంగా సీట్లు తెచ్చుకోవడంతో సరిపోదు. రేపు పోటీ చేసిన చోట్ల విజయం దక్కకపోతే అది బీజేపీ నేతల వైఫల్యంగానే చూస్తారు. టీడీపీ రాష్ట్ర నాయకత్వంలో మాత్రం కూటమిలోనూ అన్ని పార్టీలు వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించాలని భావిస్తుంది. ఒకవేళ అది రాకపోతే ప్రత్యర్థులకు బలం ఇచ్చినట్లవుతుంది. కానీ లోకల్ గా ఇలా ఆలోచించే నేతలు ఎందరున్నారన్నదే ఇప్పుడు ప్రశ్న. బీజేపీ లోలోపల భయపడుతున్నది మాత్రం ప్రత్యర్థి కంటే కూటమి నుంచే నని స్పష్టంగా చెప్పక తప్పదు.

## విరాట్, రోహిత్‌ల తర్వాతి సూపర్‌స్టార్ వచ్చేశాడు..

# యువ ఆటగాడిపై క్లూసెనర్ ప్రశంసలు!

- సూర్యవంశీనే భారత క్రికెట్ తర్వాతి సూపర్‌స్టార్ అన్న క్లూసెనర్
- గిల్ సరైన నాయకుడని మాజీ ఆల్‌రౌండర్ ప్రశంస
- బ్యాటర్, కెప్టెన్ పాత్రలను వేరుగా చూడాలని గిల్‌కు సూచన
- కోహ్లీ, రోహిత్ వీడ్కోలు ఆటకు ముగింపు కాదని వ్యాఖ్య
- సచిన్ రికార్డులకూ సవాళ్లు ఎదురవుతున్నాయని గుర్తుచేసిన క్లూసెనర్
- యువ ఆటగాళ్లతో భారత క్రికెట్ భవిష్యత్తు బాగుంటుందని వ్యాఖ్య
- కెప్టెన్సీ నిరంతరం నేర్చుకునే ప్రక్రియ అని వెల్లడి



భారత క్రికెట్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ శకం తర్వాత ఎవరు ఆ స్థాయికి ఎదుగుతారనే చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ లాన్స్ క్లూసెనర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత క్రికెట్ తర్వాతి సూపర్‌స్టార్ ఇప్పటికే వచ్చేశాడని, యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని ఉద్దేశించి పేర్కొన్నాడు. మరోవైపు శుభ్‌మన్ గిల్ భారత జట్టును చాలా ఏళ్ల పాటు ముందుండి నడిపించగలడని విశ్వాసం వ్యక్తం చేశాడు.

అబుదాబి టీ10 లీగ్‌లో అరేబియన్ ఏసెస్ జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరిస్తున్న క్లూసెనర్.. ఓ కార్యక్రమం సందర్భంగా ఐఏఎన్ఎస్‌తో మాట్లాడాడు. కోహ్లీ, రోహిత్ భారత క్రికెట్‌కు చేసిన సేవలను గుర్తు చేస్తూనే, దిగ్గజ ఆటగాళ్లు తప్పుకున్నంత మాత్రాన ఆట ఆగిపోదని అన్నాడు."విరాట్, రోహిత్ గతంలో ఎంత గొప్పగా ఆడినా.. సరైన సమయం వచ్చినప్పుడు వారు ఆటకు వీడ్కోలు పలకాల్సిందే. కానీ క్రికెట్ గొప్పదనం ఏమిటంటే.. అది నిరంతరం కొనసాగుతుంది. ఒక్కోసారి మరింత బలపడుతుంది కూడా" అని క్లూసెనర్ పేర్కొన్నాడు.సచిన్ టెండూల్కర్ రికార్డులను ఎవరూ బద్దలు కొట్టలేరని గతంలో అనుకునేవారని, కానీ ఇప్పుడు ఆ రికార్డులకు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయని గుర్తు చేశాడు. ఆటగాళ్లు వస్తుంటారు, వెళుతుంటారని.. దిగ్గజాలు ఆటకు దూరమైనప్పుడు బాధ కలిగినా, వారి స్థానంలోకి రావడానికి యువకులు సిద్ధంగా ఉంటారని వివరించాడు.

### గిల్‌పై విశ్వాసం

శుభ్‌మన్ గిల్‌ను క్లూసెనర్ ప్రశంసలతో ముంచెత్తాడు. బ్యాటర్‌గా గిల్ అద్భుతమైన ఆటగాడని, నాయకుడిగా కూడా తనదైన ముద్ర వేయగలడని అన్నాడు. అయితే బ్యాటర్‌గా తన పాత్రను, కెప్టెన్‌గా తన బాధ్యతలను వేర్వేరుగా చూడటం గిల్‌కు కీలకమని సూచించాడు."గిల్ సరైన వ్యక్తి అనే విషయంలో నాకు ఎలాంటి సందేహం లేదు. బ్యాటింగ్‌లో అతడు అద్భుతమైన సూపర్‌స్టార్. బ్యాటర్‌గా, కెప్టెన్‌గా వేర్వేరు పాత్రలను నిర్వహించడం గిల్ నేర్చుకోవాలి. గొప్ప కెప్టెన్లంతా ద

ఈ విషయంలో విజయం సాధించారు" అని తెలిపాడు.కెప్టెన్సీ అనేది నిరంతరం నేర్చుకునే ప్రక్రియ అని, అనుభవజ్ఞులైన నాయకులు కూడా రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటారని క్లూసెనర్ పేర్కొన్నాడు. సీనియర్ల సలహాలు తీసుకుంటూ గిల్ తన నాయకత్వ శైలిని అభివృద్ధి చేసుకోవాలని అభిప్రాయపడ్డాడు. అతడు రాబోయే ఎన్నో ఏళ్ల పాటు భారత క్రికెట్‌కు ధైర్యంగా, లక్ష్యంతో సేవలందిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశాడు.

### తర్వాతి తరం సిద్ధంగా ఉంది!

కోహ్లీ, రోహిత్ వంటి ఆటగాళ్లు జట్టుకు దూరమైతే ఏర్పడే ఖాళీని భర్తీ చేయడం ఏ జట్టుకైనా సవాలేనని క్లూసెనర్ పేర్కొన్నాడు. దక్షిణాఫ్రికా కూడా గతంలో తన దిగ్గజ ఆటగాళ్ల విషయంలో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొందని గుర్తు చేశాడు. అయితే ఆటగాళ్ల రిటైర్మెంట్లను క్రికెట్‌కు ముప్పుగా చూడకూడదని, అది ఆటలో సహజమైన పరిణామమని పేర్కొన్నాడు.

భారత క్రికెట్‌లో తదుపరి తరం ఆటగాళ్లు ఇప్పటికే ఎదుగుతున్నారని చెప్పడానికి వైభవ్ సూర్యవంశీనే ఉదాహరణగా చూపించాడు. "భారత్ తర్వాతి సూపర్‌స్టార్ కోసం ఎక్కడికో చూడాల్సిన అవసరం లేదు. సూర్యవంశీ లాంటి యువ ఆటగాడు మన ముందే ఉన్నాడు" అని క్లూసెనర్ వ్యాఖ్యానించాడు.




న్యూజిలాండ్‌తో మూడో టీ20కి రంగం సిద్ధమైంది. వరుసగా రెండు విజయాలతో జోరుమీదున్న టీమిండియా మరో గెలుపుతో సిరీస్‌ను కైవసం చేసుకోవాలని చూస్తోంది. మరోవైపు సొంతగడ్డపై ఇప్పటికే రెండు మ్యాచ్‌ల్లో ఓడిన న్యూజిలాండ్‌కు ఇది చావోరేవో పోరు. ఈ మ్యాచ్‌లోనూ ఓడితే సిరీస్ చేజారిపోతుంది. కీలకమైన ఈ పోరుకు ముందు కివీస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు ప్రధాన పేసర్లు మాట్ హెన్రీ, లాకీ ఫెర్గూసన్ మూడో టీ20కి దూరమయ్యారు. దీంతో ఒత్తిడిలో ఉన్న ఆతిథ్య జట్టుకు సవాలు మరింత పెరిగింది.క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన రెండో టీ20లో మాట్ హెన్రీ కేవలం రెండు ఓవర్లే బౌలింగ్ చేశాడు. అందులో ఒకటి మెయిడిన్. కాలి కండరాల సమస్యతో ఇబ్బందిపడిన అతడిని మిగిలిన సిరీస్ నుంచి తప్పించారు. ఇతర ఫార్మాట్లకు సిద్ధమయ్యేందుకు అతడి పనిభారాన్ని తగ్గించాలని జట్టు నిర్ణయించింది. లాకీ ఫెర్గూసన్ కూడా రెండో మ్యాచ్‌లో పూర్తి కోటా ఓవర్లు వేయకుండానే మైదానం వీడాడు. ముందు జాగ్రత్త చర్యగా అతడికి మూడో మ్యాచ్‌లో విశ్రాంతి ఇవ్వనున్నారు. ఈ ఇద్దరు లేకపోవడంతో ఆడమ్ మిల్నే, బ్లెయిర్ టిక్నర్‌లపై కివీస్ ఆధారపడాల్సి ఉంటుంది. కైల్ జేమీసన్ కూడా వెల్లింగ్టన్ మ్యాచ్ ఆడిన తర్వాత టెస్టు సిరీస్‌కు సన్నద్ధమయ్యేందుకు ఫోర్డ్ ట్రోఫీలో పాల్గొననున్నాడు.

### గెలుపు జోరులో భారత్.. భువీపై ప్రత్యేక దృష్టి

మరోవైపు టీమిండియా ఇప్పటివరకు అన్ని విభాగాల్లోనూ మెరుగైన ప్రదర్శన చేసింది. తొలి మ్యాచ్‌కు ముందు ఒక్కసారి మాత్రమే ప్రాక్టీస్ చేసినప్పటికీ, బ్యాటింగ్‌లో సత్తా చాటింది. తొలి టీ20లో 226 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన భారత్.. రెండో మ్యాచ్‌లో 181 పరుగుల లక్ష్యాన్నీ అందుకుంది. అయితే న్యూజిలాండ్ ఫీల్డింగ్, బౌలింగ్‌లో చేసిన తప్పిదాలు కూడా భారత్ విజయాలకు కారణమయ్యాయి. భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ మాత్రం తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయాల్సి ఉంది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఎనిమిది ఓవర్లు వేసి 99 పరుగులు ఇచ్చిన అతడు ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. వెల్లింగ్టన్‌లోనైనా పుంజుకుంటాడని భారత జట్టు ఆశిస్తోంది.

### గాలులు.. చిన్న బౌండరీలు కీలకం!

వెల్లింగ్టన్‌లోని హెచ్ఎన్ఆర్‌వై స్టేడియం పరిస్థితులు భారత్‌కు కొత్త సవాలు విసరనున్నాయి. 'కేక్ టిన్'గా పేరున్న ఈ మైదానంలో సాధారణంగా బలమైన గాలులు వీస్తుంటాయి. ఇక్కడి పిచ్ కూడా డ్రాప్-ఇన్ పిచ్. మైదానానికి ఇరువైపులా స్క్వేర్ బౌండరీలు సుమారు 60 మీటర్లే ఉండటంతో బ్యాటర్లు భారీ షాట్లతో విరుచుకుపడే అవకాశం ఉంది. ఈ పరిస్థితులకు తగ్గట్టుగా భారత బౌలర్లు తమ వ్యూహాలను మార్చుకోవాల్సి ఉంటుంది.ఇక గాయం నుంచి పూర్తిగా కోలుకోని ఇషాన్ కిషన్ మూడో మ్యాచ్‌కూ అందుబాటులో ఉండడం లేదు. కుడి తొడ కండరానికి స్వల్ప గాయం కావడంతో అతడు ఇంకా కోలుకుంటున్నాడు. దీంతో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి మరోసారి మూడో స్థానంలో బ్యాటింగ్ చేసే అవకాశం దక్కనుంది. గత మ్యాచ్‌లో ఆడిన జట్టుతోనే భారత్ బరిలోకి దిగే సూచనలు కనిపిస్తున్నాయి.

### గణాంకాల్లోనూ భారత్‌దే పైచేయి

న్యూజిలాండ్‌తో టీ20ల్లో భారత్ రికార్డు మెరుగ్గా ఉంది. ఇరు జట్ల మధ్య జరిగిన 33 టీ20ల్లో భారత్ 21 గెలవగా, న్యూజిలాండ్ 11 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఒక మ్యాచ్ టైగా ముగిసింది. న్యూజిలాండ్ గడ్డపై ఆడిన 14 టీ20ల్లోనూ భారత్ తొమ్మిది విజయాలు సాధించింది.

భారత బ్యాటర్ తిలక్ వర్మ ఛేజింగ్‌లో కీలక ఆటగాడిగా ఎదిగాడు. టీ20ల్లో లక్ష్య ఛేదన సమయంలో అతడి సగటు 51.6 కాగా, తొలుత బ్యాటింగ్ చేసినప్పుడు 39.7గా ఉంది. తిలక్ నాటౌట్‌గా నిలిచిన 12 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లోనూ భారత్ గెలిచింది. మొత్తం టీ20 క్రికెట్‌లో అతడు నాటౌట్‌గా ముగించిన 26 ఇన్నింగ్స్‌ల్లోనూ అతడి జట్టే విజయం సాధించడం విశేషం. 2025 నుంచి ఇప్పటివరకు 52 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 1,282 పరుగులు చేసిన తిలక్.. 41.4 సగటు, 141.7 స్ట్రైక్‌రేట్‌తో రాణించాడు.

అయితే భారత బ్యాటర్లకు కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ నుంచి ముప్పు పొంచి ఉంది. రెండో టీ20లో అతడు నాలుగు వికెట్లు పడగొట్టాడు. 2025లో స్పిన్ బౌలింగ్‌లో భారత బ్యాటర్లు సగటున 58.2 పరుగులు చేయగా, 2026లో ఆ సగటు 27.3కు పడిపోయింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది స్పిన్నర్ల బౌలింగ్‌లో భారత్ వికెట్లు వేగంగా కోల్పోతోంది. ఈ బలహీనతను శాంట్నర్ మరోసారి ఉపయోగించుకోవాలని చూస్తున్నాడు.

మొత్తానికి, భారత్ హ్యాట్రిక్ విజయంతో సిరీస్‌ను సొంతం చేసుకుంటుందా? లేక కివీస్ పుంజుకుని పోరును ఆసక్తికరంగా మారుస్తుందా? అనేది చూడాలి.

**మ్యాచ్ వివరాలు**

**తేదీ: అక్టోబర్ 27, మంగళవారం**

**సమయం: మధ్యాహ్నం 12.30 గంటలకు**

**వేదిక: హెచ్ఎన్ఆర్‌వై స్టేడియం, వెల్లింగ్టన్**

**ప్రత్యక్ష ప్రసారం: సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్**

**లైవ్ స్ట్రీమింగ్: సోనీ లివ్ యాప్, వెబ్‌సైట్**

# త్రివిక్రమ్‌కు గోల్డెన్ ఛాన్స్.. మరోసారి మ్యాజిక్ చేస్తారా?



తెలుగు సినీ పరిశ్రమలో మాటల మాంత్రికుడిగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. తనదైన డైలాగ్స్, కుటుంబ భావోద్వేగాలు, వినోదంతో ఎన్నో విజయవంతమైన సినిమాలను అందించారు. ఒకప్పుడు రాజమౌళి, సుకుమార్ వంటి అగ్ర దర్శకులతో పోటీ పడగల సత్తా ఉన్న దర్శకుడిగా త్రివిక్రమ్‌కు గుర్తింపు ఉండేది. అయితే ఇటీవలి కాలంలో ఆయన ప్రయాణం ఆశించిన స్థాయిలో సాగడం లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.రాజమౌళి తన సినిమాలతో అంతర్జాతీయ స్థాయికి చేరుకోగా, సుకుమార్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు పెరిగింది. మరోవైపు త్రివిక్రమ్ నుంచి మాత్రం ఇప్పటివరకు భారీ పాన్ ఇండియా హిట్ రాలేదు. తెలుగు ప్రేక్షకుల్లోనూ ఆయన గత చిత్రాలు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయాయనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో వెంకటేష్‌తో తెరకెక్కిస్తున్న ఆదర్శ కుటుంబం త్రివిక్రమ్‌కు కీలకమైన అవకాశంగా మారింది.వెంకటేష్‌కు ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి ఆదరణ ఉంది. కుటుంబ కథలు, భావోద్వేగాలు, కామెడీని పండించడంలో ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. త్రివిక్రమ్‌కు కూడా ఇవే ప్రధాన బలాలు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. కథలో బలమైన భావోద్వేగాలు, ఆకట్టుకునే కామెడీ, ఆసక్తికరమైన సన్నివేశాలు ఉంటే అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే అవకాశం ఉంది.మొదట్లో సినిమాపై కొన్ని ప్రతికూల అభిప్రాయాలు వినిపించినప్పటికీ, ట్రైలర్ విడుదల తర్వాత కొంతమంది ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగిన ట్లు కనిపిస్తోంది. ఇప్పుడు సినిమా కంటెంట్ ఎలా ఉండబోతోందన్నదే కీలకంగా మారింది. ప్రతి ఒక్కరి నుంచి బ్లాక్‌బస్టర్ టాక్ రావాల్సిన అవసరం లేకపోయినా, ప్రేక్షకులకు సినిమా నచ్చితే పాజిటివ్ మౌత్ టాక్ బాక్సాఫీస్ వద్ద ఉపయోగపడుతుంది .త్రివిక్రమ్‌కు ఈ సినిమా ఎందుకంత కీలకమంటే.. తనపై వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పాలంటే బలమైన విజయాన్ని అందుకోవాల్సి ఉంది. తనదైన కథనం, మాటలు, వినోదంతో మరోసారి ప్రేక్షకులను మెప్పించగలరని అభిమానులు ఆశిస్తున్నారు.

అయితే సినిమా విజయం పూర్తిగా కథ, దర్శకత్వం, తెరపై ఆవిష్కరణ, ప్రేక్షకుల స్పందనపైనే ఆధారపడి ఉంటుంది.



**నల్లని బాడీసూట్, పారదర్శకమైన డిజైన్ కలిగిన టైట్స్‌లో అలయా ఎఫ్ మెరిసిపోతోంది**

# 'వారణాసి' రిలీజ్ తేదీ వెనుక జక్కన్న మైండ్ గేమ్!



భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సినిమా డైరెక్ట్ చేసినా? చేయకపోయినా? నిత్యం ట్రెండింగ్‌లో ఉండే ఏకైక దర్శకుడు రాజమౌళి. ప్రస్తుతం సూపర్‌స్టార్ మహేష్ తో ఆయన అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న గ్లోబల్ అడ్వెంచర్ డ్రామా -వారణాసి- చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. ఈ సినిమా షూటింగ్ తుది దశకు చేరుకున్నా? విడుదల తేదీ విషయంలో రాజమౌళి అవలంబిస్తున్న వ్యూహం ఫిలింనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. సినిమాను మార్కెట్ చేయడంలో.. బిజినెస్ పరంగా ప్రతి అడుగును ఎంతో లెక్కప్రకారంగా వేయడంలో జక్కన్న ఎంతటి దిట్టో చెప్పాల్సిన పనిలేదు. -వారణాసి- కి సంబంధించి డిజిటల్ రైట్స్ రసవత్తరంగా సాగుతోంది. ఈ సినిమా స్ట్రీమింగ్ రైట్స్ కోసం ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌తో చర్చలు జరుగుతున్నా? ఆర్థిక లావాదేవీల విషయంలో ఇంకా క్లారిటీ రాలేదని తెలుస్తోంది. తొలుత 350 కోట్ల భారీ డిమాండ్ పెట్టిన రాజమౌళి బృందం అటుపై 275 కోట్లకు సర్దుబాటు చేసినట్లు సమాచారం. అయితే నెట్‌ఫ్లిక్స్ మాత్రం 200 కోట్లకు మించి ఇచ్చేది లేదన్నట్లుగా వ్యవహరిస్తుండటంతో ఇరువర్గాల మధ్య ప్రైసింగ్ వార్ రగులుకుంది.భారీ బడ్జెట్ ప్రాజెక్ట్ కోసం రాజమౌళి 270 నుంచి 300 కోట్ల మధ్య డిజిటల్ రేటును ఆశిస్తుండగా, నెట్‌ఫ్లిక్స్ మాత్రం ఆ బౌండరీని దాటేందుకు వెనుకంజ వేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో జక్కన్న తనదైన శైలిలో మైండ్ గేమ్ మొదలుపెట్టినట్లు కనిపిస్తుంది. నెట్‌ఫ్లిక్స్ మాత్రమే కాకుండా ఇతర అంతర్జాతీయ ఓటీటీ సంస్థలతో కూడా సమాంతరంగా చర్చలు నడుపుతున్నారనే కొత్త చర్చ తెరపైకి వచ్చింది. ప్రత్యామ్నాయ ఆప్షన్లను ఓపెన్‌గా ఉంచడం ద్వారా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై ఒత్తిడి పెంచాలనేది రాజమౌళి ప్లాన్‌గా కనిపిస్తోంది.డిజిటల్ డీల్స్‌ను డిసెంబర్ నాటికి పూర్తిగా కొలిక్కి తెచ్చిన తర్వాతే థియేట్రికల్ రిలీజ్ డేట్‌పై స్పష్టత ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఇటీవల బ్రెజిల్‌లో జరిగిన అంతర్జాతీయ ప్రమోషనల్ ఈవెంట్స్‌లో రాజమౌళి పాల్గొన్నా? గతంలో ప్రకటించిన ఏప్రిల్ 7 డేట్‌ను గట్టిగా ప్రస్తావించకుండా ఏప్రిల్‌లో సినిమా వస్తుందని మాత్రమే దాటవేశారు. ఈ చిన్న వ్యూహాత్మక మలుపు వెనుక ఓటీటీ రైట్స్ సాధించే బిజినెస్ ప్రెషరే ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.

నిర్మాణ దశలోనే గ్లోబల్ మార్కెట్‌ను కైవసం చేసుకునేలా పావులు కదిపే రాజమౌళి తన సినిమాల వ్యాపారంలో ఎప్పుడూ రాజీపడరు. -ఆర్ఆర్ఆర్-, -బాహుబలి- సినిమాలతో ప్రపంచవ్యాప్తంగా ఇండియన్ సినిమా స్టామినాను చాటిన జక్కన్న -వారణాసి- విషయంలోనూ అదే రేంజ్ లో రెవెన్యూ రాబట్టేందుకు గట్టిగా ప్లాన్ చేస్తున్నారు. ఓటీటీ సంస్థల నుంచి ఆశించిన రేటు వచ్చేలా చేయడం కోసం జక్కన్న ఆడుతున్న మైండ్ గేమ్ ఇప్పుడు ట్రేడ్ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.మొత్తానికి -వారణాసి- షూటింగ్ దాదాపు పూర్తయినా.. డేట్ విషయంలో జక్కన్న స్పష్టత ఇవ్వకపోవడానికి బలమైన కమర్షియల్ కారణాలు ఉన్నాయని తెలుస్తోంది. త్వరలోనే డిజిటల్ డీల్స్ ఫైనల్ అయ్యే అవకాశం ఉండటంతో రాబోయే రోజుల్లో రిలీజ్ డేట్‌పై అధికారిక క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. బాక్సాఫీస్ వద్దే కాకుండా బిజినెస్ రంగంలోనూ రాజమౌళి సృష్టించబోయే కొత్త సునామీ కోసం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



**గ్లామరస్ బీచ్ లుక్‌తో సెగలు పుట్టిస్తున్న రాయ్ లక్ష్మి**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com